RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 11 సంచిక : 14 బుధవారం 20 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## మోదీ అంటే
# భయమా లేక భక్తా?

- పార్లమెంట్ లో బీఆర్ఎస్ ఎంపీలు పత్తా లేకుండా పోయారు
- తెలంగాణకు యూరియాను మోదీ అడ్డుకుంటున్నారన్న రేవంత్ రెడ్డి
- ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం స్పందించడం లేదని ఆవేదన
- మోదీ భజనలో తెలంగాణ కేంద్ర మంత్రులు బిజీ అని విమర్శ
- తెలంగాణ రైతాంగం విషయంలో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు
- రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని యూరియాను పంపించాలని లేఖలు, విజ్ఞప్తుల రూపంలో ఎన్నిసార్లు కోరినా కేంద్రం స్పందన లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు



తెలంగాణ రైతాంగం విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరాను ప్రధాని మోదీ ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటున్నారని, ఇది తెలంగాణపై ఆయనకున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు.రాష్ట్ర రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, సరిపడా యూరియాను పంపించాలని లేఖలు, విజ్ఞప్తుల రూపంలో ఎన్నిసార్లు కోరినా కేంద్రం నుంచి స్పందన రావడం లేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఈ మొండి వైఖరిని - మిగతా 2 లో

## కాళేశ్వరం కమిషన్ నివేదిక
# హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు
- పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదన్న కేసీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణ
- ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు
- నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు



కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను - మిగతా 2 లో

## ఐఏఎస్ అధికారిణి, ఐపీఎస్ అధికారిపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు




- ఐపీఎస్ డీఎస్ చౌహాన్, ఐఏఎస్ హరిచందన టార్గెట్‌గా కంప్లైంట్
- కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపణ
- కేంద్రమంత్రి జితేంద్ర ప్రసాద్ కు వినతిపత్రం అందించిన బీఆర్ఎస్ నేతలు
- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతలు కె. సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలోని బృందం కేంద్రమంత్రిని కలిసింది
- ఆ ఇద్దరు అధికారులపై ఆల్ ఇండియా సర్వీస్ ప్రవర్తనా నియమావళి ప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు

# ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు
# కేంద్రమంత్రివర్గం ఆమోదం

- కేంద్రమంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదం
- రాజస్థాన్‌లోని కోటాకు గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం మంజూరు
- ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది
- బెట్టింగ్ యాప్‌లను నియంత్రించడమే లక్ష్యంగా తీసుకువచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేంద్రమంత్రివర్గం ఆమోదించింది
- బిల్లును లోక్‌సభ ముందుకు తీసుకువచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది
- ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు ప్రకారం ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌పై జరిమానా, నిబంధనలతో పాటు వీటికి ప్రచారం చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనేలా రూల్స్ తీసుకురానున్నారు



ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. బెట్టింగ్ యాప్‌లను నియంత్రించడమే లక్ష్యంగా తీసుకువచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేంద్రమంత్రివర్గం ఆమోదించింది. దీనిని లోక్‌సభ ముందుకు తీసుకువచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా ఆన్‌లైన్ మోసాలు పెరుగుతుడడం, వీటికి ప్రచారం చేస్తున్న సెలెబ్రిటీలను దర్యాప్తు సంస్థలు విచారిస్తున్న క్రమంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు ప్రకారం ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌పై జరిమానా, నిబంధనలతో పాటు వీటికి ప్రచారం చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనేలా రూల్స్ తీసుకురానున్నారు. ముఖ్యంగా వీటిపై 40 శాతం జీఎస్టీ విధించే అవకాశం ఉంది. 2023 అక్టోబర్‌లో బెట్టింగ్ యాప్స్‌పై 28శాతం జీఎస్టీ విధించారు. ఆ తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి వీటిపై 30శాతం పన్ను విధిస్తున్నారు. ఇంకా గుర్తింపు పొందని అక్రమ సైట్లను బ్లాక్ చేసే అధికారాన్ని దర్యాప్తు సంస్థలకు అప్పగించింది.ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుతో పాటు - మిగతా 2 లో

## చైనా సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి




- సంబంధాలు మెరుగుపడ్డాయి: అజిత్ దోవల్
- ఢిల్లీలో భేటీ అయిన భారత, చైనా ప్రత్యేక ప్రతినిధులు
- సరిహద్దుల్లో శాంతి నెలకొనడంపై ఇరు దేశాల హర్షం
- గత ఏడాది నుంచి సంబంధాలు మెరుగుపడ్డాయన్న అజిత్ దోవల్
- మోదీ-జిన్‌పింగ్ భేటీతో మార్గం సుగమమైందన్న చైనా మంత్రి వాంగ్ యీ
- త్వరలో చైనాలో జరగనున్న ఎస్‌సీఓ సదస్సుకు హాజరుకానున్న ప్రధాని మోదీ
- లడక్ ఘర్షణల అనంతరం సాధారణ స్థితికి చేరుకుంటున్న ద్వైపాక్షిక బంధం

## విష ప్రచారాలు ఆపాలి
# జగన్‌కు మంత్రి నారాయణ సూచన

- అమరావతి మునిగిపోతోందన్న విష ప్రచారాలను ఆపాలన్న నారాయణ
- కొండవీటి వాగుకు మట్టి అడ్డంగా వదిలేయడమే ప్రస్తుత పరిస్థితికి కాణమని వెల్లడి
- ఇలాగే చేస్తే ఉన్న 11 సీట్లు కూడా వైసీపీకి దక్కవని హెచ్చరిక
- "రాజధాని మునిగిపోతుందని ఆరోపించే వారు ఇక్కడికి వచ్చి వాస్తవ పరిస్థితిని చూడాన్నారు




రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని రాష్ట్ర మంత్రి నారాయణ హితవు పలికారు. అమరావతి మునిగిపోతోందంటూ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఆయన, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడవద్దని సూచించారు. కొండవీటి వాగు పరిసరాల్లో నీరు నిలిచిపోయిన నీరుకొండ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. - మిగతా 2 లో

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల
## సినిమాల్లో నటించడంపై హైకోర్టులో పిటిషన్

- మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్
- 'హరిహర వీరమల్లు' చిత్రానికి ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఆరోపణ
- పవన్ పై సీబీఐ విచారణకు ఆదేశించాలని పిటిషన్‌లో అభ్యర్థన
- ప్రతివాదులకు వెంటనే నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించిన న్యాయస్థానం
- కేసు విచారణను వచ్చే వారానికి వాయిదా వేసిన హైకోర్టు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించకుండా నిరోధించాలంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అయితే, ఈ దశలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసేందుకు న్యాయస్థానం నిరాకరించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.వివరాల్లోకి వెళితే, మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ సోమవారం ఏపీ హైకోర్టులో ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించడం, వాటిని నిర్మించడం, ప్రచారం చేయడం, వాణిజ్య ప్రకటనల్లో కనిపించడం వంటివి చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు.ముఖ్యంగా, 'హరిహర వీరమల్లు' సినిమా నిర్మాణంలో పవన్ కల్యాణ్ తన పదవిని, ప్రభుత్వ - మిగతా 2 లో

## ప్రజారోగ్య పరిరక్షణకు
# 'సంజీవని' పథకం

- 'సంజీవని' పేరిట కొత్త పథకం - సీఎం చంద్రబాబు
- మంగళగిరిలో నిర్వహించిన పీ4 ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- బంగారు కుటుంబాలు, వారిని దత్తత తీసుకున్న మార్గదర్శులతో ముఖాముఖి
- ఆర్థిక సంస్కరణల వల్ల సంపద సృష్టించడం చాలా సులభమైందని కానీ సమాజంలో పేదలు ఇంకా అలానే ఉన్నారన్న సీఎం చంద్రబాబు
- ఆర్థికంగా అందరితో సమానంగా పైకి తీసుకొచ్చేందుకే పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు
- బంగారు కుటుంబాలు, వారిని దత్తత తీసుకున్న మార్గదర్శులతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు
- కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను చంద్రబాబు దత్తత తీసుకున్నారు
- దత్తత సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు అందించారు



ఆర్థిక సంస్కరణల వల్ల సంపద సృష్టించడం చాలా సులభమైందని కానీ సమాజంలో పేదలు ఇంకా అలానే ఉన్నారని సీఎం చంద్రబాబు అన్నారు. అలాంటి వారిని ఆర్థికంగా అందరితో సమానంగా పైకి తీసుకొచ్చేందుకే పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో నిర్వహించిన పీ4 ప్రారంభ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.ముందుగా బంగారు కుటుంబాలు, వారిని దత్తత తీసుకున్న మార్గదర్శులతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. విదేశాల్లో ఉన్న వారితో జూమ్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. బంగారు కుటుంబాల దత్తతకు సౌదీ అరేబియాకు చెందిన పలువురు తెలుగువాళ్లు ముందుకొచ్చారు. అలాగే కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను చంద్రబాబు దత్తత తీసుకున్నారు.ం

- మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 20 - 08 - 2025

# సంపాదకీయం

## స్వదేశీ నినాదం కాదు, విధానం కావాలి







ఎర్రకోటమీద నుంచి ప్రధాని నోట 'స్వదేశీ' నినాదం వినిపించినందుకు సంతోషించాల్సిందే. మరి, దానిని ఆచరణ సాధ్యం చేయాల్సింది ఎవరు? ప్రజలు స్వదేశీకోసం పాటుపడాలంటున్నారు పాలకులు. కానీ, పాలకులే విదేశీ వస్తువులను ప్రజలకు అందుబాటులో ఉంచి, వాటిని వినియోగింపజేస్తున్నారు. స్వదేశీ వస్తువులేవో, విదేశీ వస్తువులేవో గుర్తించగలిగేంత పరిజ్ఞానం దేశంలోని వినియోగదారులందరికీ ఉంటుందా?! 'స్వదేశీ వస్తువులనే వినియోగించాలి' అన్న వాట్సాప్ మెసేజ్ కనపడినా లేదా నినాదం వినపడినా పౌరుల్లో జాతీయభావం ఉప్పొంగుతుంది. స్వయం సమృద్ధి కాంక్ష కనిపిస్తుంది. ఎర్రకోట నుంచి ఆ నినాదం వినిపించినప్పుడు చాలామంది చప్పట్లు కొట్టారు. "స్వదేశీ' మాట మాట్లాడే ముందు విదేశాల నుంచి దిగుమతులు ఆపేయడానికి మనం సిద్ధమేనా?' అలా సిద్ధపడితే, అమెరికా అధ్యక్షుడు విధిస్తోన్న 50 శాతం టారిఫ్‌ల బాధలే ఉండవు. గత ఆర్థిక సంవత్సరంలో మన ఎగుమతులు రూ.68 లక్షల కోట్లు కాగా, దిగుమతులు రూ.76 లక్షల కోట్లు. నిజానికి ఎగుమతుల కన్నా దిగుమతులే ఎక్కువ. దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలు!మన వస్తువులను స్వీకరిస్తున్న దేశాలు కూడా స్వదేశీ నినాదాన్ని ఇస్తూ వాటిని అడ్డుకుంటే ఇక్కడి రైతులు, ఇతర ఉత్పత్తిదారుల పరిస్థితి ఏంటి? అదీగాక మన దేశంలోకి దిగుమతి చేసుకుంటున్న వస్తువులను నిలిపేయడానికి ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయా? ఈ మధ్య కాలంలో రోడ్లపై తిరుగుతున్న విదేశీ కార్లలో బీవైడీ అనే చైనా ఎలక్ట్రిక్ కార్ బాగా పాపులర్ అయ్యింది. గతంలో ఎంజీ అనే కార్ కూడా చైనా నుంచి వచ్చినదే. ఇక హ్యుందాయ్, కియా, హెూండా, క్రెటాలతో పాటు బీఎండబ్ల్యూ, మెర్సిడెస్ వంటి లగ్జరీ కార్ల సంస్థలన్నీ విదేశాలకు సంబంధించినవే. వీటి దిగుమతులను ప్రభుత్వం నిలిపేయగలదా? ఈ కార్ల దిగుమతి సుంకాల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం చేకూరుతోంది. మందుబాబుల మందు మొదలుకొని, ప్రాణాధార మందులు, చిన్న చిన్న ఆట వస్తువుల వరకు కూడా మనం భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. ఈ దిగుమతుల ద్వారా మంచి ఆదాయం సమకూరుతోంది. దిగుమతులను నిలిపేయకుండా ప్రభుత్వ పెద్దలు, ప్రముఖులు, మేధావులు 'స్వదేశీ' నినాదాన్నిచ్చి, ప్రజలను స్వదేశీ వస్తువులే వినియోగించాలని ఎలా కోరగలరు? ఇది అర్థరహితం కాదా? విదేశీ బ్యాంక్‌లు, విదేశీ ఇన్సూరెన్స్ సంస్థలను వ్యాపారం చేసుకోమని దేశంలోకి ఆహ్వానించి, ఇప్పుడు స్వదేశీ కంపెనీలతో మాత్రమే మీ వ్యవహారాలు నడపండి అని ప్రజలకు ఈ పాలకులు పిలుపు ఇవ్వగలరా? నూతన ఆర్థిక విధానాలకు తలుపులు బార్లా తెరిచి, విదేశీ సంస్థలకు భారతదేశం ఆహ్వానం పలుకుతున్నదని చెప్పినది ప్రభుత్వాలా, ప్రజలా? ఇప్పటికీ ఎఫ్‌డీఐకి అర్రులు చాస్తూ ఆహ్వానిస్తున్నది ప్రజలా? ప్రభుత్వాలా? మనదేశంలో తయారైన సి%-%విటమిన్ ట్యాబ్లెట్లను కూడా (అమెరికా హెచ్చరించగానే) ఇక్కడి అవసరాలను కూడా లెక్కజేయకుండా అమెరికాకు ఎగుమతి చేసింది ఈ ప్రభుత్వాలే కదా. 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్' అనుమతి లేనిదే విదేశీ వస్తువుల దిగుమతి జరుగుతుందా? మారిన పరిస్థితుల్లో ఆన్‌లైన్ వ్యాపారాలు పెరగడం వల్ల 'ఇంటర్నేషనల్ ఆన్‌లైన్ సప్లయింగ్ స్టోర్స్'ను ఏర్పాటు చేసింది ప్రభుత్వమే కదా?! ఇలాంటి వ్యాపార అభివృద్ధి కోసం 'ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్'ను, దాని కోసం 'ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్' అనే సంస్థను ఏర్పాటు చేసినది మన ప్రభుత్వమే కదా! వీటన్నిటినీ మించి ప్రభుత్వానికి రావాల్సిన నిధుల కోసం ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ వ్యవహారాలను కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ చక్కబెట్టడం లేదా? అనేక వస్తువులను దిగుమతి చేసుకోనిదే పూట గడిచే పరిస్థితి లేని పరస్పర ఆధారిత ఆర్థిక వ్యవస్థలుగా దేశాల పరిస్థితిని మార్చింది ప్రభుత్వాల వ్యవహారాలేగా!ఆర్థిక స్వయం సమృద్ధి సాధిస్తే దేశం రాజకీయ స్వేచ్ఛ సాధించే అవకాశం ఉన్నదని నాటి స్వాతంత్ర్య సమరయోధులు భావించి, స్వదేశీ నినాదాన్ని ప్రాచుర్యంలోకి తీసుకొచ్చారు. స్వదేశంలో అన్ని సమకూరాలంటే యువతకు ప్రత్యామ్నాయ ఉపాధి వృత్తివిద్యా కోర్సుల ద్వారా ఉపాధి చూపాలని నాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని మన నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పుడు ఇంజనీరింగ్ తప్ప ఇతర ఒకేషనల్ కోర్సులు ఏవీ ప్రత్యామ్నాయంగా అందుబాటులో లేవు. ప్రభుత్వాలు ఆ వైపు దృష్టి పెట్టడమే లేదు. స్వాతంత్ర్యానంతరం కూడా జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో విదేశీ కంపెనీలన్నింటినీ విలీనం చేసి స్వదేశీ సంస్థలుగా ఏర్పాటు చేశారు. ఇనుము, ఉక్కు కర్మాగారాలు, చమురు శుద్ధి కర్మాగారాలు స్థాపించుకోకపోతే మనుగడ అసాధ్యమని భావించి బ్రిటన్, రష్యా, వెస్ట్ జర్మనీ వంటి దేశాల సహకారంతో వాటిని మన దేశంలో స్థాపించారు. కాబట్టే నేడు ఉక్కును ఎగుమతి చేసే దేశాల్లో భారత్ అగ్రగామిగా ఉంది. 'మంగళ్ యాన్ మిషన్' సక్సెస్‌ఫుల్‌గా ప్రయోగిస్తున్న నేటి భారత్ '1962 నాటి స్వదేశీ విధానం'లో నిర్ణయమేనని మర్చిపోకూడదు. విదేశీ వస్తువులను బహిష్కరించాలనో, స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలనో పాలకులు నినాదాలు ఇవ్వడం కాదు, స్వదేశంలో మంచి నాణ్యమైన, చవుకైన, ఇతర దేశాల వస్తువులతో పోటీపడగల స్థాయిలో వస్తూత్పత్తి మెరుగుపడాలి. ఆ రకమైన వాతావరణాన్నీ, పరిస్థితులనూ ఏర్పరచాలి, స్వదేశీని అన్ని విధాలుగా ప్రోత్సహించాలి. తద్వారా విదేశీ వస్తువులు వాటంతటవే దిగుమతి కావడం ఆగిపోతాయి.

# ప్రజారోగ్య పరిరక్షణకు 'సంజీవని' పథకం

**మొదటిపేజీ తరువాయి** – దత్తత సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు అందించారు.భూమి మీద ఎవరూ శాశ్వతం కాదు: ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ మార్గదర్శులు డబ్బులివ్వడమే కాదు, ఇబ్బందులు తొలగించేలా భరోసా ఇవ్వగలగాలని స్పష్టంచేశారు. ఓ అజ్ఞాత భక్తుడు తాను పెట్టిన కంపెనీ ద్వారా వచ్చిన సంపాదన నుంచి రూ.140 కోట్ల విలువైన 121 కేజీల బంగారాన్ని వెంకన్నకు ఇస్తున్నారని గుర్తుచేశారు. భూమి మీద ఎవరూ శాశ్వతం కాదని వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు ఉన్నప్పుడు మనుషులుగా బతకాలి చనిపోయిన తర్వాత కూడా మనల్ని గుర్తు పెట్టుకునే పనులు చేయాలని అభిప్రాయపడ్డారు. మానవత్వంతో మంచి సమాజం కోసం పని చేయాలని కోరుతున్నానని అన్నారు.మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని సీఎం ఆకాంక్షించారు. మార్గదర్శులు ఇచ్చిన చేయూతను బంగారు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజం ఇచ్చిన సహకారంతో ఎదిగిన వారు సమాజానికి తిరిగివ్వాలని మార్గదర్శులు కూడా ఆలోచించాలని తెలిపారు. చాలా మంది ఉపాధి గురించి, ఆరోగ్యాన్ని చక్కదిద్దాలని కోరుతున్నారని సీఎం వెల్లడించారు.ప్రజారోగ్య పరిరక్షణకు కొత్త పథకం: ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని పేరిట కొత్త పథకం తీసుకొస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు. ఉత్తమ ఆరోగ్య విధానంగా సంజీవని అమలవుతుందని అన్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రజారోగ్య పరిరక్షణ చేపడతామని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే సంజీవనిలానే ఈ పథకం అమలవుతుందని వెల్లడంచారు.అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు: సంపద సృష్టించి ఆ సంపదను పేదలకు ఇచ్చే ప్రభుత్వం తమది అని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదని ప్రభుత్వం కంటిన్యూగా ఉంటే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చేలా చేశామని వెల్లడించారు. ఆడబిడ్డలతోసహా ప్రతి ఒక్కరూ ఏదోక పని చేయాలని, ఇదే లక్ష్యమని అన్నారు. ఆర్థిక సంస్కరణలతో సంపద వచ్చిందని, ఇప్పుడు సమాజంలో అసమానతలు తగ్గించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం అందిస్తున్నమని అన్నారు. ఈ నెలలో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని సీఎం వెల్లడించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని అన్నారు.

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేంద్రమంత్రివర్గం ఆమోదం



**మొదటిపేజీ తరువాయి** – రాజస్థాన్‌లోని కోటాలో కొత్త విమానాశ్రయం నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేబినెట్ నిర్ణయాలను కేంద్ర అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వివరించారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అయ్యే రూ. 1507కోట్ల నిధులను ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అందజేస్తుందని కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్ తెలిపారు. ఈ విమానాశ్రయంతో ప్రాంతీయంగా కనెక్టివిటీ పెరగటంతోపాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో రూ. 8307కోట్ల వ్యయంతో చేపట్టే 6 లేన్ల క్యాపిటల్ రీజియన్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం పచ్చజెండా ఊపిందని వెల్లడించారు. కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నుంచి వాణిజ్య వాహనాల రద్దీని మళ్లించటం ద్వారా ఒడిశాతోపాటు ఇతర తూర్పు రాష్ట్రాలకు ప్రయోజనం కలుగుతుందని కేంద్రమంత్రి అన్నారు. 5వేల ఏళ్ల చరిత్ర కలిగిన కటక్?తో పాటు నూతన రాజధానిగా అభివృద్ధి చెందిన భువనేశ్వర్ ఈ ప్రాజెక్ట్ ద్వారా ఎంతో లాభం కలుగుతుందని పేర్కొన్నారు.

## మోదీ అంటే భయమా లేక భక్తా?




**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో గట్టిగా ఎండగట్టారని ఆయన ప్రశంసించారు. ఈ విషయంలో తెలంగాణ ఎంపీలకు మద్దతుగా నిలిచి, రైతుల పక్షాన గొంతు విప్పిన ఎంపీ ప్రియాంక గాంధీకి ఆయన 'ఎక్స్' వేదికగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి కేంద్రంలో మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపైనా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సిన వారు, తమ బాధ్యతను మరిచి కేవలం మోదీ భజనకే పరిమితమయ్యారని దుయ్యబట్టారు.మరోవైపు, బీఆర్ఎస్ ఎంపీల తీరుపైనా ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "గల్లీలో లొల్లి చేసే బీఆర్ఎస్ నేతలు, ఢిల్లీలో రైతుల సమస్యలపై మోదీని ప్రశ్నించడానికి ఎందుకు ముందుకు రావడం లేదు? మోదీ అంటే భయమా లేక భక్తా?" అని సీఎం నిలదీశారు. రైతుల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన సమయంలో పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు కనిపించకుండా పోయారని ఆయన ఎద్దేవా చేశారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదిక హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు



**మొదటిపేజీ తరువాయి** – కొట్టివేయాలని వారు కోరారు.జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు.కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## ఒక ఐఏఎస్ అధికారిణి, ఒక ఐపీఎస్ అధికారిపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు



**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ వివాదం సివిల్ సర్వెంట్ల చుట్టూ తిరుగుతోంది. రాష్ట్రానికి చెందిన ఇద్దరు సీనియర్ అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర సిబ్బంది, ప్రజా వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్ర ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.వివరాల్లోకి వెళితే... ఐఏఎస్ అధికారిణి దాసరి హరిచందన, ఐపీఎస్ అధికారి డీఎస్ చౌహాన్ అధికార కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని తమ ఫిర్యాదులో పేర్కొంది. అధికారులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సి ఉన్నప్పటికీ, అందుకు భిన్నంగా ప్రవర్తిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆక్షేపించారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతలు కె. సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలోని బృందం కేంద్రమంత్రిని కలిసింది. ఈ బృందంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు. ఆ ఇద్దరు అధికారులపై ఆల్ ఇండియా సర్వీస్ ప్రవర్తనా నియమావళి ప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# చైనా సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి




**మొదటిపేజీ తరువాయి** – భారత్, చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సానుకూల దిశగా పయనిస్తున్నాయి. గత సంవత్సరం అక్టోబర్‌లో సరిహద్దుల్లో సైనిక ప్రతిష్టంభన ముగిసిన నాటి నుంచి ఇరు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొందని, దీనివల్ల రెండు దేశాలూ ప్రయోజనం పొందాయని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేర్కొన్నారు. సరిహద్దు వివాదంపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో ఆయన మంగళవారం ప్రత్యేక ప్రతినిధుల స్థాయిలో 24వ విడత చర్చలు జరిపారు.ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటనకు కొన్ని రోజుల ముందు ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. చైనాలోని టియాన్జిన్‌లో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (%బాజూ%) శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారని దోవల్ ఈ సందర్భంగా ధృవీకరించారు. ఈ నేపథ్యంలో ఈ చర్చలు చాలా కీలకమైనవని ఆయన పేర్కొన్నారు.గత తొమ్మిది నెలలుగా భారత్-చైనా సంబంధాలు మెరుగుపడుతున్నాయని అజిత్ దోవల్ తెలిపారు. "సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి. శాంతి, సామరస్యం నెలకొన్నాయి. మన ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడ్డాయి. గత ఏడాది అక్టోబర్‌లో రష్యాలోని కజాన్‌లో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ భేటీ తర్వాత ఈ కొత్త వాతావరణం ఏర్పడింది. అప్పటి నుంచి ఇరు దేశాలు ఎంతో లబ్ధి పొందాయి" అని దోవల్ వివరించారు.చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ఇరు దేశాల సంబంధాల్లో ఎదురైన ఆటుపోట్లు ఎవరికీ మంచివి కావని అన్నారు. గత ఏడాది మోదీ, జిన్‌పింగ్ భేటీ ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి సరైన దిశానిర్దేశం చేసిందని, సరిహద్దు సమస్య పరిష్కారానికి ఊతమిచ్చిందని తెలిపారు. "సరిహద్దుల్లో ఇప్పుడు నెలకొన్న స్థిరత్వం మాకు సంతోషాన్ని కలిగిస్తోంది. ప్రధాని మోదీ మా ఆహ్వానం మేరకు ఎస్‌సీఓ సదస్సు కోసం చైనాకు రానుండటాన్ని మేం ఎంతో ముఖ్యమైనదిగా భావిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.2020 ఏప్రిల్-మే నెలల్లో లడక్‌లోని వాస్తవాధీన రేఖ వద్ద మొదలైన సైనిక ప్రతిష్టంభన, ఆ తర్వాత గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణల కారణంగా ఇరు దేశాల సంబంధాలు ఆరు దశాబ్దాల కనిష్ఠ స్థాయికి పడిపోయిన విషయం తెలిసిందే. 2024 అక్టోబర్ 21న ప్రతిష్టంభనకు తెరపడటంతో, ఆ తర్వాత రెండు రోజులకే మోదీ-జిన్‌పింగ్ కజాన్‌లో సమావేశమై సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావాలని నిర్ణయించారు. తాజా చర్చల్లో సరిహద్దుల్లో నమ్మకాన్ని పెంచే చర్యలపై కూడా దృష్టి సారించినట్లు సమాచారం. ఈ పర్యటన ముగింపులో వాంగ్ యీ ప్రధాని మోదీతోనూ సమావేశం కానున్నారు.

## విష ప్రచారాలు ఆపాలి జగన్‌కు మంత్రి నారాయణ సూచన

**మొదటిపేజీ తరువాయి** – ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి, సమస్యకు గల కారణాలను మీడియాకు వివరించారు.పశ్చిమ బైపాస్ రహదారిపై వంతెన నిర్మాణ సమయంలో తొలగించిన మట్టిని వాగు ప్రవాహానికి అడ్డంగా వదిలేయడమే ప్రస్తుత పరిస్థితికి కారణమని మంత్రి స్పష్టం చేశారు. "నిర్మాణ పనులు జరిగేటప్పుడు వర్షం పడితే గుంతల్లోకి నీళ్లు చేరడం సహజం. అంతమాత్రానికే ఐకానిక్ భవనాలు మునిగిపోయాయని ప్రచారం చేయడం సరికాదు" అని అన్నారు.కేవలం రెండు గ్రామాల పరిధిలోని పొలాల్లోకి మాత్రమే నీరు చేరిందని, మిగిలిన గ్రామాల్లో వర్షం పడిన కొద్ది గంటల్లోనే నీరు వెళ్లిపోయిందని తెలిపారు. కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకంగా ఉన్న మట్టిని తక్షణమే తొలగించాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు.వైసీపీ నేతలు ఇలాగే విష ప్రచారాలు కొనసాగిస్తే, వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు గెలిచిన 11 స్థానాలు కూడా దక్కవని నారాయణ హెచ్చరించారు. "రాజధాని మునిగిపోతుందని ఆరోపించే వారు ఇక్కడికి వచ్చి వాస్తవ పరిస్థితిని చూడాలి. నోటికి వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు సహించరు" అని ఆయన తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సినిమాల్లో నటించడంపై హైకోర్టులో పిటిషన్



**మొదటిపేజీ తరువాయి** – నిధులను దుర్వినియోగం చేశారని విజయ్ కుమార్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై సీబీఐతో నిష్పక్షపాతంగా విచారణ జరిపించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప విచారణ చేపట్టారు. ప్రతివాదులైన సీబీఐ, ఏసీబీ, పవన్ కల్యాణ్‌లకు వెంటనే నోటీసులు జారీ చేయాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరారు. అయితే, న్యాయమూర్తి ఈ అభ్యర్థనను తోసిపుచ్చారు. విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. విచారణ జాబితాలో సీబీఐ, ఏసీబీ తరఫు న్యాయవాదుల పేర్లను చేర్చాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేశారు.

## చంద్రబాబు, జగన్, పవన్ కల్యాణ్‌లకు విజ్ఞప్తి చేస్తున్నా

**రేవంత్ రెడ్డి కీలక సూచన**

**ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగువాడిని గెలిపించుకుందామని పిలుపు**

**పీవీ తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చుండబెట్టే అవకాశం వచ్చిందని వ్యాఖ్య**

**తెలుగు రాష్ట్రాలకు చెందిన పార్టీలు ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతివ్వాలని విజ్ఞప్తి**



**మొదటిపేజీ తరువాయి** – "చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌లకు విజ్ఞప్తి చేస్తున్నా. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు వాడిని గెలిపించుకుందాం" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగు వ్యక్తిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం వచ్చిందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఇండియా' కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు.జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు.ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒకవైపు, రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరోవైపు ఉందని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటిపైకి వచ్చి 'ఇండియా' కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్, మజ్లిస్ సహా అన్ని పార్టీలు జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఆనాడు ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారని తెలిపారు. తెలుగు వ్యక్తి అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో ఎన్టీఆర్ సహకరించారని తెలిపారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తిగా సహకరించాలని ముఖ్యమంత్రి అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారని, న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలు అందించారని తెలిపారు.

## కేసిఆర్ సతీమణి శోభమ్మకు రాజన్న చిత్రపటం అందజేసిన చల్మెడ



**వేములవాడ,ఆగస్టు 19 (తెలంగాణ సేన) :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసిఆర్ సతీమణి శోభమ్మ, వారి మనవడు హిమాన్షులతో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు ఘనంగా స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వారికి రాజన్న చిత్రపటాన్ని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అందజేశారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ మాజీ కౌన్సిలర్లు, పట్టణ, మండల సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ.....

– బోనంతో బారులుదీరిన భక్తులు



**వేములవాడ,ఆగస్టు 19 (తెలంగాణ సేన) :** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం పవిత్రమైన శ్రావణమాసం ముగుస్తుండటంతో మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు ఒక గంటకు పైగా సమయం పట్టింది.

## రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్....





**వేములవాడ,ఆగస్టు 19 (తెలంగాణ సేన) :** వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా కూల్చివేసిన ఇళ్ల మట్టి వ్యర్థాలను తొలగించే ప్రక్రియను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ నుంచి మూల వాగు వంతెన వరకు ప్రధాన రహదారి 47 కోట్లతో వెడల్పు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు..మట్టి వ్యర్థాలు తొలగింపు పూర్తికాగానే వేములవాడ పట్టణ ప్రజలు రాజన్న భక్తుల ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రోడ్డు పనులు పూర్తి అవుతాయని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.

## వెల్లంకి వాసి కి గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రదానం.



**రిపోర్టర్ రమేష్ ఆగస్టు 19:- తెలంగాణ సేన:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి ఎల్లయ్య ఉషమ్మ కుమారుడు అయిన నకిరేకంటి ప్రకాష్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. ఉస్మానియా యూనివర్సిటీ లోని కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి. వి.సుధా (ప్రొటెం సూపర్వైజర్) పర్యవేక్షణలో "ఐడెంటిఫికేషన్ అఫ్ ప్లాంట్ స్పీసీస్ డిసీస్ డిటెక్షన్ యూసింగ్ ఏంహాన్సడ్ లెర్నింగ్ టెక్నిక్స్" అనే అంశం పై పరిశోధన చేసినందుకు ఈ డాక్టరేట్ ప్రదానం చేసింది. కాగా ప్రకాష్ ప్రస్తుతం ఘట్కేసర్ లోని శ్రీనిధి ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు.

## ప్రమాద స్థితిలో రింగ్ రోడ్డు

పట్టించుకోని అధికారులు



**కొత్తగూడ తెలంగాణ సేన. :** ఓటాయి నుండి రేన్యా తండా సరసన పల్లి మీదుగా రాంపూర్ కు వెళ్లే ప్రధాన ( రింగు రోడ్డు) రహదారి పూర్తిగా గుంతల మయం తో ప్రమాద స్థితిగా ఉంది ఇటీవల వర్షాలు భారీగా పడుతుండటం తో.. నీటి ప్రవాహానికి పూర్తిగా నిండి అట్టి గుంతలు ఏర్పడక వాహనదారుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది రాత్రి సమయంలో ఈ రోడ్డు నందు ప్రయాణం చేస్తే కల్వర్టు నందు పడిన పెద్ద గండి ఉన్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది వెంటనే అధికారులు రోడ్డును కల్వర్టు ను పరిశీలించి అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని అధికారులను ప్రజలు కోరారు .

## యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు....

– జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు

– యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు

– జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్





**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 19 (తెలంగాణ సేన) :** ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు.రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి జిల్లా బీసీ నేత

– ఫోటో కాలంతో పోటీ పడే జ్ఞాపకాల సంచిక, – పొలాస నరేందర్



**వేములవాడ,ఆగష్టు 19 (తెలంగాణ సేన) :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ సోషల్ మీడియా వేదికగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి క్షణాన్ని మధుర జ్ఞాపకంగా మార్చే ఫోటోగ్రఫీ ఒక గొప్ప కళ అని, చూపలేని భావాలను సజీవంగా చూపగల శక్తి ఒక్క ఫోటోకే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కోటి అక్షరాలతో చెప్పలేని భావాన్ని ఒకే చిత్రంలో చూపించే ఫోటో, కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపే ఫోటో అని పేర్కొన్నారు. ఫోటోలు మన జీవితంలో విలువైన జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని, రెప్పపాటు కాలంలో మాయమయ్యే దృశ్యాలను పదిలంగా బంధించగలిగేది ఫోటోగ్రఫీ మాత్రమేనని నరేందర్ అన్నారు. తీపి జ్ఞాపకాలను మనతో పంచుతూ మన ముఖాలపై చిరునవ్వు తీసుకొచ్చే ఫోటోగ్రాఫర్లు సమాజానికి అందించే సేవలు అమూల్యమైనవని కొనియాడారు. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# యూరియా సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలి.....

– రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

– రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం

– రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి

– పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు

– యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల

– హాజరైన ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్





**రాజన్న సిరిసిల్ల,ఆగష్టు 19 (తెలంగాణ సేన) :** వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు.సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఎస్పీ మహేష్ బి గితే వ్యవసాయ అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు.చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు.రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు.ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు.రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు.యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు.మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు.జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని

సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.

**"అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు"**

జిల్లాలో యూరియా కేంద్రాల వద్ద యూరియా పంపిణీ సమయాల్లో.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. ఎవరైనా అక్రమంగా యూరియా దాచిపెట్టిన వ్యవసాయేతర పనులకు వాడిన వారి సమాచారం వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ అందించాలని సూచించారు. యూరియా అక్రమ రవాణా జరగకుండా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు.. మా గ్రామ సమస్యలు తీర్చండి

' మళ్లీ అదే తీరు.. సమస్య పరిష్కరించలేదు

ఇండ్ల చుట్టూ చేరిన వర్షపు నీరు, జలమయమైన రోడ్లు

' చెరువులను తలపిస్తున్న కాలనీలు

పట్టించుకోని అధికారులు

డ్రైనేజీలు లేక రోడ్డుపై నిలిచిన వర్షపు

రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

ఎదుర్కొంటున్న గ్రామస్థులు నీరు





బాసర:ఆగష్టు 19:తెలంగాణ సేన న్యూస్. : నిర్మల్ జిల్లా :- బాసర అమ్మ కలెక్టర్ మా గ్రామ సమ స్యలు.. తీర్చండి అంటు మండలంలోని లాబ్ది గ్రామ ప్రజలు కోరుతున్నారు..గ్రామం లో పలు విధులు చెరువును తలపించాయి. పలు కాలనీల్లో ఇండ్లలోకి వర్షపు నీరు రావడంతో గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. గత కొన్ని సంతవ్సరాల నుం చి సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించు కునే వారే కరువయ్యారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. చిన్నపాటి వర్షానికే గ్రామంలోని రోడ్లు నీటితో నిండిపోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇళ్లలోకి నీరు చేరడంతో రాత్రుల్లో తీవ్ర ఇబ్బం దులు పడుతున్నామని వాపోయారు. నీరు నిల్వ ఉండ డంతో విష కీటకాలు, తేళ్లు వచ్చే ప్రమాదం ఉందని అంటున్నారు. డ్రైనేజీలు లేక రోడ్లపైన వర్షపు నీరు చేరడంతో రాకపోకలకు ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. ఇండ్ల చుట్టూ చేరిన వర్షపు నీరు, జలమయమైన రోడ్లు భారీ వర్షాలు కురుస్తే ఇండ్ల లో నీళ్లు చేరి ఇబ్బంది తప్పదని గ్రామస్తులు అంటున్నారు. గత సంవత్సరం ఇళ్లల్లో నీరు చేరడంతో చాలా ఇబ్బంది పడ్డామని డి మాండ్ చేశారు అధికారులు ఇప్పటికైనా నీటిని తొలగించి సము స్య పరిష్కరించాలని కోరుతున్నారు అధికారుల సమస్య పరిష్క రించకపోతే ధర్నా చేపడతామని గ్రామస్తులు డిమాండ్ చేశారు రాత్రంతా జాగారం చేయాల్సి వచ్చిందని కాలనీ వాసులు ఆవే దన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు



**హన్మకొండ తెలంగాణ సేన :** నేడు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసంలో నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సంపేట నియోజకవర్గం అన్ని మండలాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు వరంగల్,హన్మకొండ జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పలు శాఖల జిల్లా అధికారులు,డివిజన్ అధికారులు కూడా ఎమ్మెల్యే ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని గజమాలతో సత్కరించారు.

## సహకార సంఘంలో ఎరువులను తనిఖీచేసిన మండల టాస్ పోర్స్ టీమ్.





**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా లోని కొత్తగూడ మండల కేంద్రం పోగుళ్లపల్లి సొసైటీలో 20 మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. మండల రైతు వేదిక నందు ప్రైవేట్ డీలర్స్ తో సమావేశం నిర్వహించి యూరియాను కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని లేని యెడల చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల స్పెషల్ అధికారి వి సురేష్ , మండల తహసిల్దార్ రాజు, ఎంఈఓ ఉదయ్, ఏఈఓ రాజు ముని ప్రసాద్, వినోద్ అరవింద్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎంఐఎం



**తెలంగాణ సేన న్యూస్ :** సోమాజిగూడ డివిజన్ బహదూరపుర ఎమ్మెల్యే మొబిన్ చేతుల మీదుగా అందుకుంటున్న లబ్ధిదారుడు శ్రవణ్, ఈ కార్యక్రమంలో సోమాజిగూడ ఎంయం నాయకుడు ఎర్ర నగేశ్, షేక్ జాఫర్, షేక్ జహంగీర్, గబ్బర్ సింగ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్, ఇస్రో చైర్మన్ నుంచి స్పోర్ట్స్ లో డాక్టరేట్ పట్టాను పొందిన గాడిపల్లి సునీల్ కుమార్ గౌడ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 19,(తెలంగాణ సేన న్యూస్)** :మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన గాడిపెల్లి చక్రయ్య కుమారుడు గాడిపల్లి సునీల్ కుమార్ గౌడ్ వ్యాయామ విద్యా (స్పోర్ట్స్) విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.టాగూర్ ఆడిటోరియం లో మంగళవారం జరిగిన 84వ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్, చాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, భారత దేశ ఇస్రో చైర్మన్ నారాయణ్ సమక్షంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. యూనివర్సిటీ మాజీ ఎడ్యుకేషన్ డీన్ సీనియర్ ప్రొపెసర్ వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ని ప్రదానం చేశారు. గతంలో కాకతీయ యూనివర్శిటీలో జరిగిన 21వ స్నాతకోత్సవంలో బంగారు పతకం అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 20వ స్నాతకోత్సవంలో వ్యాయామ విద్యా (స్పోర్ట్స్) విభాగంలో బంగారు పతకాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, చిన్నగూడూరు గ్రామస్తులు, స్నేహితులు డాక్టర్ సునీల్ కుమార్ ని అభినందించారు.

## వరల్డ్ ఫోటో గ్రఫీ డే సందర్బంగా పాత్రికేయ ఫోటో గ్రాఫర్లకు ఘన సత్కారం




**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** వరల్డ్ ఫోటో గ్రఫీ డే సందర్భంగా వివిధ వార్త పత్రికలలో విశిష్ట సేవలు అందిస్తున్న ఫోటోగ్రాఫర్లకు ఘనంగా సత్కరించి, మెమొంటో, సర్టిఫికెట్ ను అందించడం జరిగింది. ఒక్క క్లిక్ తో మనస్సును తాకే శక్తీ, దేశాన్ని కదిలించే శక్తీ, శాసించే శక్తీ ఒక్క ఫోటోకు మాత్రమే ఉంటుంది. అలాంటి ఫోటోలను తీసే ఫోటో గ్రాఫర్లకు అభినందించడం బాధ్యతాయుతమైన చర్యగా భావించి సన్మాన కార్యక్రమాలను నిర్వహించాము. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు, స్కై ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## శ్రావణ మంగళవారం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు



**సికింద్రాబాద్ , తెలంగాణసేన ::** ఈ సందర్భంగా శ్రీ రామలింగేశ్వర ఆలయ చైర్మన్ %డ% ఫౌండర్ నోముల ప్రకాష్ భక్తులకు అన్ని విధాలైన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎఫ్ టి పి సి తెలంగాణ మీడియా డైరెక్టర్ చంద్రశేఖర్, జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు సత్యం, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు భానుమతి, టీం వి ఫర్ యు ఫౌండేషన్ ఫౌండర్ రాము పాల్గొన్నారు.అతిథులు ఆలయ చైర్మన్ నోముల ప్రకాష్ ని శలువ తో సత్కరించి సన్మానించారు. అనంతరం నోముల ప్రకాష్ వీరి సేవలను గుర్తించి సన్మానించి, "ప్రజలకు అండగా నిలిచి సేవా కార్యక్రమాలు చేయడం సమాజానికి ఎంతో ఉపయోగకరం" అని పేర్కొన్నారు.

## హుజురాబాద్ లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి శోభాయాత్ర.

**ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిఐ కరుణాకర్.**







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి ఆగస్టు 19 :** కరీంనగర్ జిల్లా హుజరాబాద్ పట్టణములో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమినీ పురస్కరించుకొని ప్రతిమను 16 వ తేదీన హుజురాబాద్ విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ వద్ద ప్రతిమ నెలకొల్పి నిత్య పూజలు చేసి 4వ రోజు 19వ తేదీ ఊరేగింపు చేయడం జరిగింది. 4వ రోజు శ్రీ కృష్ణ ప్రతిమను ఊరేగింపు కొలువు ప్రాంగణం నుండి హుజురాబాద్ పురవీధుల్లో తిరిగి మంటపం వద్దకు పల్లకి సేవ చేసి ప్రతిమ కొలువు తీరే ప్రాంగణం వరకు శ్రీ కృష్ణ ప్రతిమను మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 వరకు ఊరేగింపు ఊరులోని వారందరికీ ఎరక పరుచుట ఈ ఊరేగింపు కార్యక్రమం చేస్తున్నాము తెలియజేశారు. ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం అన%ా

## ఘనంగా కాసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు





**బన్సీలాల్ పేట్, ఆగస్టు 19, తెలంగాణసేన :** ముదిరాజ్ మహాసభ అఖిల భారత అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ 71వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ బోయిగూడలోని ముదిరాజ్ భవన్ లో జరిగిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం, నేత్ర పరీక్షల శిబిరం, పేద విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ, పేద మహిళలకు చీరలు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వివిధ జిల్లాల నుంచి హాజరైన అభిమానుల సమక్షంలో కాసాని జ్ఞానేశ్వర్ ప్రత్యేక కేక్ కట్ చేశారు. ఈ వేడుకలలో ముదిరాజ్ మహాసభ నాయకులు డి. సదానంద్, చెన్నయ్య, ప్రకాష్, దివాకర్, ఆంజనేయులు, శ్రీకాంత్, సురేందర్, కాసాని వీరేష్, శ్రీనివాస్, మన్మోహన్, రాజేంద్రప్రసాద్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయం లో శ్రావణ మాసం పూజలు

**తెలంగాణసేన :** యాదాద్రి భువనగిరి జిల్లా కైలాసపురం కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో శ్రావణ చివరి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు శ్రావణమాసం పూజలకు హాజరైన శిరిడి తులసి భవన్ వైస్ చైర్మన్ షిరిడి భారతీదేవి. కనకదుర్గ దేవాలయం హైదరాబాద్ పాలకవర్గం సభ్యురాలు జయశ్రీ రవికుమార్ ప్రొఫెసర్. ఐ వి ఎఫ్ హైదరాబాద్ బోలాక్పూర్ అధ్యక్షులు బుస రమేష్ గుప్తా స్రవంతి ప్రముఖ వ్యాపారవేత్త ముషీరాబాద్ రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు రఘునాథపురం ప్రముఖులు బిజ్జాల విశ్వనాథం గుప్తా సికింద్రాబాద్ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్. గంగ బోయిన ఆండాలమ్మ. మురళీధర్ . గడ్డి అన్నారం వడ్డే నరం సాయిబాబా టెంపుల్ సత్యనారాయణ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ ప్రముఖ వ్యాపారవేత్త ఎరుకుల హరినాథ్ గుప్త జ్యోతి వాసవి కర్మన్ఘాట్ హైదరాబాద్. యాదగిరిగుట్ట ఉప్పుగల శీను ప్రసన్న వజ్జేశ్వర్ మహారాష్ట్ర భోగ సాయినాథ్ ఐశ్వర్య. కాశీ యాత్ర సిద్దిపేట గౌరిశెట్టి ఆంజనేయులు ప్రముఖ వ్యాపారవేత్త నూగన్ సిద్దిపేట (నంది వనపర్తి), భారతి, నరసింహ, రవి కుమార్, బుస్స రమేష్,స్రవంతి, కాశీ యాత్ర గౌరిశెట్టి ఆంజనేయులు కుటుంబ సభ్యులతో దరువు పాల్గొన్నారు

## ఓట్ల దొంగతనం ప్రజాస్వామ్య హత్యే

**..ఈసీ జవాబు చెప్పాలి**

**..మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంనాథ్ రాథోడ్**



**ముధోల్, ఆగస్టు 19:తెలంగాణ సేన న్యూస్. :** కేంద్రంలో బీజేపీ అధికారంలో రావడానికి బీజేపీ ఎంచుకున్న ఓట్లను దొంగలించడం ప్రజాస్వామ్యం హత్య చేసినట్లేనని భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్ బిజెపి పై ఆరోపణలు చేశారు.ఓట్ల దొంగతనం పట్ల నిరసిస్తున్న దేశ రాజధానిలో ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలో జరుగుతున్న ఓట్ల తొలగింపు, కర్ణాటకలో 1 లక్ష ఓట్లు, బీహార్ లో 58 లక్షల ఓట్లపై వివరణ కోరిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు విపక్ష ఎంపీలను అరెస్టు చేయడం, ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఓటు ప్రజల శక్తి. దానిని దొంగిలించడం అంటే ప్రజా స్వామ్యాన్ని చంపడమేనని రామనాథ్ నాయక్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం తన రాజ్యాంగబద్ధ బాధ్యతను వదిలి, కేంద్ర ఒత్తిడికి తలొగ్గి నిశ్శబ్దంగా వ్యవహరించడం అవమానకరమన్నారు. ఎన్నికల సంఘం వెంటనే వివరణ ఇచ్చి, పారదర్శకంగా వ్యవహ రించాలని, ప్రజల ఓటు హక్కు రక్షణలో నిష్పక్షపాతం గా ఉండాలని డిమాండ్ చేశారు. ఓట్ల దొంగతనానికి నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునిచ్చారని గుర్తుచేశారు. మీ ఓటు మీ భవిష్యత్తు. దాన్ని కాపాడాలంటే మీ గొంతు వినిపించాలని కోరారు..

## భారీ వర్షాల నేపథ్యంలో (బుధవారం) విద్యాసంస్థలకు సెలవు.

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్:ఆగష్టు 19:తెలంగాణ సేన న్యూస్.** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రేపు (బుధవారం) నిర్మల్ జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విద్యార్థుల రవాణా, ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు జలమయం కావడం, చెరువులు, ప్రాజెక్టులు నిండిపోవడం, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు ప్రయాణించడం కష్టసాధ్యమని పేర్కొన్నారు. రేపు (ఆగస్టు 20) జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఒకరోజు సెలవు అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132లో సంప్రదించవచ్చని తెలిపారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం

**ఎమ్మెల్యే మందుల సామేలు**



**నల్గొండ జిల్లా, తెలంగాణ సేన:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మంగళవారం అన్నారు.నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో 1948 సంవత్సరంలో హైదరాబాద్ నిజాం రజాకార్ల తూటాలకు బలైన అమరవీరుల జ్ఞాపకార్థం నిర్మించిన స్మారక స్థూపాన్ని నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, బీసీ సమాజానికి ఇచ్చిన మాట ప్రకారం వారికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. అధికారంలోకి రాగానే హాస్టల్ విద్యార్థులకు,40 శాతం మెస్ చార్జీలు,కాస్మోటిక్ చార్జీలు 300 శాతం పెంచామన్నారు.చదువుతోటే అన్ని రంగాల్లో రానిస్తారనే ఉద్దేశంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను ప్రభుత్వం ప్రారంభిస్తుందని, తిరుమల గిరి లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ప్రారంభించనున్నట్టు తెలిపారు.యువతకు ఉద్యోగాలు కల్పించాలని అడ్డగూడూరులో ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించబోతున్నట్టు తెలిపారు. దేశభక్తితో ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా రజాకార్ల చేతిలో వల్లాల గ్రామ బిడ్డలు అమరులయ్యారని,వారి చరిత్రను ప్రపంచానికి తెలియజేయాలనే వల్లాల గ్రామంలో అమరవీరుల స్మారక స్తూప ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, పిసిసి మాజీ అధ్యక్షులు వి హనుమంతరావు,జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,ఎంపీ లు,ఎమ్మెల్సీలు పాల్గొంటారని తెలియజేశారు. అమరవీరుల త్యాగానికి గుర్తుగా వల్లాల జడ్పిహెచ్ఎస్ స్కూల్ లో ఇప్పుడున్న పాత భవనం ఉన్న స్థలంలోనే విద్యాశాఖ మున్సిపల్ సెక్రెటరీ తో మాట్లాడి కొత్త బిల్డింగ్ కట్టించే ప్రయత్నం చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,వల్లాల మాజీ సర్పంచ్ ఇంతియాజ్,మాజీ ఎంపిటిసిలు కవిత-రామలింగయ్య,నోముల జనార్దన్,కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఎర్ర చైతన్య,ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ అరుణకుమార్,నియోజవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ గణేష్,గుండ్లపల్లి సైదులు, పెరమాండ్ల నరేష్ ,జమ్ము అశోక్,కడారి అంజయ్య,ననుబోతు అంజయ్య,బంటు బీరప్ప,కోక సాయి,ఎర్ర సుధాకర్,ఇంద్రకంటి యాదయ్య,గద్దల ముత్తయ్య,మంగదుడ్ల శ్రీనివాస్,గిరగాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి...



**ముధోల్,ఆగష్టు 19:తెలంగాణ సేన న్యూస్.:** తానూర్ మండలంలోని భోసి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు శ్రాంగరే అనిల్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ రౌఫ్ ఖాన్ ను వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోసి గ్రామంలో గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సరికాదన్నారు, చాకలి ఐలమ్మ భూమి కోసం విముక్తి కోసం వృత్తి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత అని పేర్కొన్నారు,వెంటనే ప్రభుత్వం ద్వారా నూతన విగ్రహం ప్రతిష్టాపించాలని, అలాగే దుండగులను పట్టుకొని శిక్షించాలని అన్నారు. దయచేసి పోలీస్ సిబ్బంది వారు తొందరలో దుండగులను పట్టుకొని శిక్షించాలని అన్నారు.ఇలాంటి ఘటనలు మరో ఎక్కడ జరగకూడదని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, సభ్యులు శివ, జయంత్ కుమార్,సాయికిరణ్, రాజు, రాజు, అంబేద్కర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ



**తెలంగాణ సేన,** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ప్రతి మంగళవారం నిర్వహించే పులిహోర పంపిణీ ఈరోజు దాతగా కైలాస ఆనంది పుట్టినరోజు సందర్భంగా పులిహోర పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని ఈ రోజు పులిహోర పంపిణీ చేసిన కైలాస స్వాతి ప్రశాంత్ దంపతులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల భద్రయ్య, కైలాస ప్రశాంత్, ఉమేష్,సిరిపురం సత్యనారాయణ,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

# క్యారెట్ జ్యూస్‌ను అసలు రోజూ ఎంత తాగాలి..? ఏ సమయంలో తాగితే మంచిది..?

మనకు అందుబాటులో ఉన్న అనేక రకాల కూరగాయల్లో క్యారెట్లు కూడా ఒకటి. వీటిని చాలా మంది తరచూ ఉపయోగిస్తుంటారు. క్యారెట్లను నేరుగా అలాగే తినవచ్చు. లేదా కూరల్లో వేసి వండుకుని తినవచ్చు. అయితే క్యారెట్లను రోజూ తినడం కష్టంగా ఉందని భావించేవారు వీటితో జ్యూస్ తయారు చేసి నిల్వ చేసుకుంటే దాన్ని రోజూ కొద్ది మొత్తంలో తాగవచ్చు. క్యారెట్ జ్యూస్‌ను రోజుకు 120 ఎంఎల్ మోతాదులో తాగితే చాలు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. ఇక పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం క్యారెట్ జ్యూస్‌ను ఉదయం పరగడుపునే సేవించాలి. దీంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు. క్యారెట్ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ జ్యూస్ మనకు ఎంతగానో మేలు చేస్తుందని అంటున్నారు.

**కళ్ల ఆరోగ్యానికి..**

క్యారెట్లలో బీటా కెరోటిన్, లుటీన్, జియాజాంతిన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కళ్లకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. వృద్ధాప్యం కారణంగా కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకుంటాయి. దీంతో కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. క్యారెట్ లలో విటమిన్ సి, ఎ అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో శరీరం ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు. జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

**చర్మ సంరక్షణకు..**

క్యారెట్ జ్యూస్‌ను తాగడం వల్ల అందులో ఉండే బీటా కెరోటిన్ చర్మాన్ని సురక్షితంగా ఉంచుతుంది. సూర్యకాంతి వల్ల చర్మానికి జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీంతో చర్మం సహజసిద్ధంగా కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. క్యారెట్లలో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు తగ్గిపోతాయి. క్యారెట్ జ్యూస్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తుంది. ఈ జ్యూస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. ఫలితంగా గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

**క్యాన్సర్ రాకుండా..**

క్యారెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా కెరోటినాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో పలు రకాల క్యాన్సర్లు రాకుండా



అడ్డుకోవచ్చు. క్యారెట్ జ్యూస్‌ను ఉదయం సేవిస్తేనే అధిక ప్రయోజనం ఉంటుందని, ఆ సమయంలో క్యారెట్ జ్యూస్‌ను తాగితే అందులో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. క్యారెట్ జ్యూస్ ను ఉదయం తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరిగి రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. క్యారెట్ జ్యూస్ తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అందులో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఇలా క్యారెట్ జ్యూస్ ను రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# రోజూ బ్రిస్క్ వాకింగ్ చేస్తే ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయంటే..?



ఆరోగ్యంగా ఉండాలంటే మనం రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. వైద్యులు చెబుతున్న ప్రకారం వారంలో కనీసం 150 నిమిషాల పాటు వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అంటే 2 రోజులు విరామం తీసుకున్నా 5 రోజుల పాటు రోజుకు 30 నిమిషాల చొప్పున వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అయితే వ్యాయామం అంటే భారీ బరువులను ఎత్తాల్సిన పనిలేదు. కఠినమైన ఎక్సర్‌సైజ్‌లను చేయాల్సిన పనిలేదు. కేవలం వాకింగ్ చేస్తే చాలు. దీంతో ఎన్నో లాభాలు కలుగుతాయి. దీనికి ఎలాంటి ఖర్చు చేయాల్సిన పని కూడా లేదు. అయితే వాకింగ్‌లోనూ అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో బ్రిస్క్ వాకింగ్ కూడా ఒకటి. అంటే మీరు సాధారణంగా నడిచే నడకనే కాస్త ఎక్కువ వేగంగా నడవాలన్నమాట. మీరు నడిచే క్రమంలో మీ చేతులను కూడా లయబద్ధంగా ఆడించాల్సి ఉంటుంది. దీన్నే బ్రిస్క్ వాకింగ్ అంటారు. ఇది అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

బ్రిస్క్ వాకింగ్ చేయడం వల్ల గుండెకు చక్కని వ్యాయామం అవుతుంది. దీని వల్ల గుండె కండరాలు ఆరోగ్యంగా మారుతాయి. దృఢంగా ఉంటాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది. బ్రిస్క్ వాకింగ్ చేయడం వల్ల సాధారణ వాకింగ్ కన్నా అధిక మొత్తంలో క్యాలరీలను త్వరగా ఖర్చు చేయవచ్చు. దీంతో బరువు తగ్గుతారు. ముఖ్యంగా పొట్ట దగ్గర ఉన్న కొవ్వు కరిగిపోతుంది. ఆరోగ్యంగా ఉంటారు. ఈ వాకింగ్ వల్ల ఎముకలు, కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకల సాంద్రత పెరుగుతుంది. వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఎముకలు పెళుసుగా మారకుండా ఉంటాయి. అలాగే కాళ్లు, చేతులు, ఇతర భాగాల్లో ఉండే కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.

**మానసిక ఆరోగ్యానికి..**

బ్రిస్క్ వాకింగ్ వల్ల మన శరీరంలో ఎండార్ఫిన్లు రిలీజ్ అవుతాయి. ఇవి ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలను తగ్గిస్తాయి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. బ్రిస్క్ వాకింగ్ చేయడం వల్ల కీళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కీళ్లలో గుజ్జు సరిగ్గా నిర్వహించబడుతుంది. దీంతో వృద్ధాప్యంలో కీళ్ల సమస్యలు రాకుండా ఉంటాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ రాకుండా చూసుకోవచ్చు.

**షుగర్ లెవల్స్ తగ్గేందుకు..**

బ్రిస్క్ వాకింగ్ చేయడం వల్ల శరీరంలోని కండరాలు మరింత గ్లూకోజ్‌ను శక్తి కోసం ఉపయోగించుకుంటాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. డయాబెటిస్ లేకున్నా కూడా ఈ వాకింగ్ చేస్తే ఆ సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. ఇక సాధారణ వాకింగ్‌ను గంటకు 3 లేదా 4 కిలోమీటర్ల స్పీడ్ చొప్పున చేస్తారు. అదే బ్రిస్క్ వాకింగ్ అయితే గంటకు కనీసం 5 లేదా 6 కిలోమీటర్ల స్పీడ్ చొప్పున చేయాల్సి ఉంటుంది. మీకు బయట ఇలా వాకింగ్ చేయడం ఇబ్బందిగా ఉంటే జిమ్‌లో ట్రెడ్ మిల్‌పై లేదా ఇంట్లోనూ ట్రెడ్ మిల్‌పై ఇలా స్పీడ్ సెట్ చేసుకుని వాకింగ్ చేయవచ్చు. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# తిరుమలలో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు బ్రహ్మోత్సవాలు.. ఏర్పాట్లపై ఈవో సమీక్ష



తిరుమలలో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు బ్రహ్మోత్సవాలు.. ఏర్పాట్లపై ఈవో సమీక్ష తిరుమలలో ఈ ఏడాది

వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు జరగనున్నాయని టీటీడీ ఈవో జె. శ్యామలారావు తెలిపారు. తిరుమల : తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలుసెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు జరగనున్నాయని టీటీడీ ఈవో జె. శ్యామలారావు తెలిపారు. అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో పాటు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి సోమవారం అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలి రోజు పట్టు వస్త్రాలను సమర్పిస్తారని వివరించారు. సెప్టెంబర్ 28న గరుడ సేవ( , అక్టోబర్ 2న చక్రస్నానం కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే రద్దీని ముందుగా అంచనా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహన రాకపోకలను అంచనా వేసేందుకు టెక్నాలజీ సాయం తీసుకోవాలని సూచించారు. ఎక్కువమంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆలయం, గ్యాలరీల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో జిల్లా పోలీసులతో సమన్వయంతో భద్రత, బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈవో సూచించారు. తిరుమలలో పార్కింగ్ స్థలాలను ఎంపిక చేసి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టీటీడీ ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ, సీఈ సత్యనారాయణ, ఏపీఎస్ ఆర్టీసీ ఆర్ఎం జగదీష్, ఇతర టీటీడీ, పోలీసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు

# శ్రీశైలం పంచమఠాల్లో విశేష అభిషేకాలు, పుష్పార్చనలు..!



లోక కల్యాణార్థం పంచమఠాల్లో సోమవారం ఉదయం విశేష అభిషేకం, పుస్పపుష్పార్చనలు జరిపించారు. మొదట ఘంటామఠంలో ఆ తర్వాత.. భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాల్లో పూజలు కొనసాగాయి.శ్రీశైలం : లోక కల్యాణార్థం పంచమఠాల్లోసోమవారం ఉదయం విశేష అభిషేకం,పుస్పపుష్పార్చనలు జరిపించారు. మొదట ఘంటామఠంలో ఆ తర్వాత. భీమశంకరమఠం,విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాల్లో పూజలు కొనసాగాయి. ఈ సంకల్పంలో దేశం శాంతిసౌభాగ్యాలతోవిలసిల్లాలని,ప్రకృతివైపరీత్యాలుసంభ ‌వించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం ఘంటామఠంలో గణపతికి పూజలు చేశారు. ఆ తర్వాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించారు. శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి.ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను ఉండడం, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తుంటాయి. కొన్ని శతాబ్దాల నుంచి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ,ఆలయ , భక్తులకుసదుపాయాలను కల్పించడంలోనూప్రధాన భూ మికను వహించాయి.శ్రీశైలంలో కొన్ని మఠాలుకాలగర్భంలకలిసి పోగా.. ప్రస్తుతంఆలయానికిదగ్గరలోవాయువ్యభాగానఘంటామఠం, భీమశంకరమఠం,విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలుపంచమఠాలనేపేర్ల తోపిలుస్తుంటారు.శిథిలావస్థలో ఉన్నఈ మఠాల్లోఘంటామఠం,విభూతివయఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానంపూర్తిగాపునరుద రిం చింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు చేపట్టింది. భీమశంకర మఠానికి తగు మరమ్మతులు చేయించింది. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు నిర్వహిస్తూ వస్తున్నారు.అన్న ప్రసాదానికి భారీగా విరాళంశ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి కర్నూలుకు చెందిన చిన్న శంకరప్ప రూ.5,00,116 విరాళంగా అందించారు. అలాగే, గో సంరక్షణ పథకానికి విరాళం రూ.5,00,116 అందించారు. ఈ మొత్తానికి సంబంధించిన బ్యాంకు చెక్కులను ఈవో ఎం శ్రీనివాసరావుకు అందజేశారు

# రైతుకు ఎరువులేదు.. కంటిమీద కునుకులేదు!



తెల్లారితే బుక్కెడంత తిని.. సద్దికట్టుకుని పొలంబాట పట్టే రైతన్న... తిండి, నిద్ర మానుకుని సొసైటీ ఆఫీసుల వద్ద పడిగాపులు కాయాల్సివస్తున్నది.నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 18: తెల్లారితే బుక్కెడంతతిని..సద్దికట్టుకుని పొలం బాట పట్టే రైతన్న తిండి, నిద్ర మానుకుని సొసైటీ ఆఫీసుల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తున్నది. నాట్లేసినెలదాటినా యూరియా బస్తాల కోసం ఎదురుచూస్తున్నరు. సరిపడా స్టాక్‌లేదనిఅధికారులుచేతులెత్తేయడంతోపంటపైరంది పెట్టుకున్నరు. అదను దాటితే పొలం ఆగమైతదని ఆందోళన చెందుతున్నరు. పంటను కాపాడుకోవాలనే ఆరాటంతో ముందురోజు రాత్రే సంఘం కార్యాలయానికి వెళ్లి.. యూరియా కోసం బిక్కుబిక్కుమంటూ ఎదురుచూస్తున్నరు. ఇదిగో అదిగో.. ఇప్పుడు అప్పుడు.. అంటూ సిబ్బంది కాళ్లరిగేలా తిప్పుతున్నా ఓపికతో భరిస్తున్నరు. నిద్రాహారాలు మానుకుని అవస్థలు పడుతున్నరు. కాంగ్రెస్‌కు ఓటేసిన పాపానికి కంటిమీద కునుకు లేకుండా పోయిందని కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో కర్షకులు నిప్పులు చెరుగుతున్నరు.యూరియా ఇవ్వండి మహాప్రభో!ఏం జరిగింది: మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలంలోని రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెన్నూర్‌లోని సహకార సంఘం కార్యాలయం వద్ద సోమవారం యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో నిలబడ్డారు. ఒక్కొక్కరికి ఒకే బస్తా ఇస్తుండటంతో ఆవేదన వ్యక్తం చేశారు. 30 గ్రామాలకు చెందిన రైతులు పెద్దఎత్తున బారులు తీరగా, కేవలం 888 బస్తాలే ఉన్నాయని అధికారులు స్పష్టంచేశారు. యూరియా అన్ని ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకున్నారు

# ముచ్చటగా మూడుసార్లు తప్పిన గండం!.. ముఖ్యనేతపై వేలాడుతున్న అధిష్ఠానం కత్తి!

**తీవ్ర ఆగ్రహంతో ఊగిపోతున్న కాంగ్రెస్ పెద్దలు**

**తెలంగాణ, ఏపీలో ఎన్డీయేకు సహకారంపై గుర్రు**

**ఎంతచేసినా మన పార్టీ కాదన్న నిర్వేదంలో నేత**

**అందుకే అధిష్ఠానం సూచనలు, ఆదేశాలు బేఖాతర్**

**సిఫారసులు పక్కనబెట్టి సొంత నిర్ణయాలు అమలు**



ముఖ్యనేతకు అనుక్షణం పదవీ గం డం వెంటాడుతున్నదా? ఆయనను పదవి నుంచి తొలిగించాలని ఇప్పటికే మూడుసార్లు అధిష్ఠానం నిర్ణయించగా, అనివార్య కారణాలతో నిలిచిపోయిందా? అందుకే ముఖ్యనేత ప్రతి సిఫారసును పక్కనబెట్టడంతోపాటు ప్రత్యేక దూతతో నిఘాపెట్టారా. న్యూఢిల్లీ, ఆగస్టు 18 (నమస్తే తెలంగాణ): ముఖ్యనేతకు అనుక్షణం పదవీ గం డం వెంటాడుతున్నదా? ఆయనను పదవి నుంచి తొలిగించాలని ఇప్పటికే మూడుసార్లు అధిష్ఠానం నిర్ణయించగా, అనివార్య కారణాలతో నిలిచిపోయిందా? అందుకే ముఖ్యనేత ప్రతి సిఫారసును పక్కనబెట్టడంతోపాటు ప్రత్యేక దూతతో నిఘాపెట్టారా? ఈ విష యం తెలిసి ముఖ్యనేత నిర్వేదంలో కూరుకుపోయారా? ఎన్నాళ్లు ఉంటామో తెలియదనే భావనతో.. తనకు నచ్చినట్టే వ్యవహరిస్తున్నారా? ప్రస్తుతం ఢిల్లీ కాంగ్రెస్‌లో, గాంధీభవన్‌లో తీవ్రంగా జరుగుతున్న చర్చ ఇది. ఢిల్లీ-హైదరాబాద్ మధ్య పదిరోజులకు ఒకసారి తిరిగినా.. 50 సార్లకు పైగా పెద్దాఫీసు చుట్టూ చక్కర్లు కొట్టినా ముఖ్యనేతకు, అధిష్ఠాన పెద్దలకు మధ్య అంతరం అంతకంతకూ పెరిగిపోయిందట. దీంతో ఎప్పటికైనా ఈ పార్టీ మనది కాదని తన సన్నిహితుల వద్ద వ్యా ఖ్యానించినట్టు సమాచారం. పదవి ఎప్పుడు ఊడిపోతుందో తెలియదు కాబట్టి అధిష్ఠానం ఆదేశాలను,సూచనలను పక్కనబెట్టి పాలనలో సొంత నిర్ణయాలు తీసుకుంటున్నట్టు చర్చ జరుగుతున్నది. మంత్రుల స్వేచ్ఛను కుదించి, 16 కీలక శాఖలను తన ఆధీనంలోకి తెచ్చుకున్నారని, అక్కడ తనకు నచ్చినవారికే పోస్టింగ్‌లు ఇస్తూ పట్టుబిగిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**అధికారానికి దగ్గరగా వచ్చేవాళ్లం**

పార్లమెంటు ఎన్నికల్లో తాను కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచానని అగ్రనేత అనుమానిస్తున్నట్టు ముఖ్యనేత తన సన్నిహితుల వద్ద వాపోయారట. జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించిన రహస్యాలను వైరిపక్షం నేతలకు చేరవేశాడని అగ్రనేత భావిస్తున్నట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. తెలుగురాష్ట్రాల్లో బీజేపీ పుంజుకోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ముఖ్యనేతే కారణమని ఢిల్లీ పెద్దలు గుర్రుగా ఉన్నారట. చీటికిమాటికి ఢిల్లీకి వెళ్లడం, కేంద్ర మంత్రులను కలవడం, మోదీ అపాయింట్‌మెంట్ కోరడం, మోదీని బడేభాయ్‌గా సంభోదించటం, తాను మోదీ స్కూల్ అంటూ ప్రశంసలతో ముంచెత్తడం వంటివి పరోక్షంగా బీజేపీకి సాయపడ్డాయని భావిస్తున్నారట. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి అనుకూలంగా అభ్యర్థులను ఎంపిక చేశారన్న ఆరోపణలను, ఏపీలో బీజేపీ కూటమి పుంజుకోవడానికి సాయం చేశారన్న వార్తల ఆధారంగా ముఖ్యనేత వల్ల రెండు తెలుగురాష్ట్రాల్లో తీవ్రంగా నష్టపోయామని అధిష్ఠానం ఆలోచిస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఆయన లేకపోతే.. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి కనీసం 10-12 ఎంపీ సీట్లు వచ్చేవని, ఆ మేరకు బీజేపీకి తగ్గేవని లెక్కలు వేస్తున్నారట. ఇదే జరిగితే జాతీయ స్థాయిలో యూపీఏ కూటమి బలం పెరిగేదని, నితీశ్‌కుమార్ వంటివారు మద్దతు పలికేవారని, ఏపీకి చెందిన పార్టీలు కూడా యూపీఏలో చేరేవని, తద్వారా రాహుల్‌గాంధీ ప్రధాని పదవికి దగ్గరగా వచ్చేవాడని విశ్లేషిస్తున్నట్టు తెలిసింది. నేషనల్ హెరాల్డ్ కేసుపై అంటీముట్టనట్టు వ్యవహరించడం, తదితర అంశాలు కూడా ముఖ్యనేత ఇమేజ్‌ను ఢిల్లీలో తీవ్రంగా దెబ్బకొట్టినట్టు అక్కడి నేతలు చెప్తున్నారు.

**ఢిల్లీ పెద్దల సమాంతర పాలన**

పార్లమెంటు ఎన్నికల ఫలితాల మీద జరిగిన రివ్యూ అనంతరం ముఖ్యనేతను పూర్తిగా పక్కన పెట్టాలని ఢిల్లీ పెద్దలు నిర్ణయించినట్టు పార్టీ శ్రేణులు చెప్తున్నాయి. అందుకే అప్పటిదాకా పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జిగా వ్యవహరించిన దీపాదాస్‌మున్షీని పక్కకు తప్పించారని, అగ్రనేతకు అత్యంత నమ్మకస్తురాలైన మీనాక్షి నటరాజన్‌ను ఢిల్లీ దూతగా హైదరాబాద్‌కు పంపినట్టు పేర్కొంటున్నారు. అప్పటి నుంచి అన్ని రకాల ప్రభుత్వ నామినేటెడ్, పార్టీ పదవులను మీనాక్షి సిఫారసు మేరకే భర్తీ చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ కూడా మీనాక్షి ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే జరిగిందని సమాచారం. ముఖ్యనేత ఇచ్చిన జాబితాను పూర్తిగా పక్కన పడేశారని, చివరికి ఆయన పట్టుబట్టిన అత్యంత సన్నిహితుడైన వ్యక్తికి కూడా మంత్రి పదవి రాకపోవడమే ఇందుకు నిదర్శనమని చెప్తున్నారు. ఆ తర్వాత కూడా కొత్త మంత్రులకు ఏయే శాఖలు ఇవ్వాలనే విషయంపై చర్చించేందుకు ఢిల్లీకి రావాలని అధిష్ఠానం నుంచి ముఖ్యనేతకు పిలుపు వచ్చిందని, తీరా అక్కడికి వెళ్లిన తర్వాత కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని గుసగుసలు వినిపిస్తున్నా యి. ఇదే సమయంలో మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు స్వయంగా అగ్రనేతను కలిసి ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్‌చేసిన సంగతి తెలిసిందే. ఇక.. మీనాక్షి ఎప్పటికప్పుడు కీలక మంత్రులు, ఎ మ్మెల్యేలు, నేతలతో రివ్యూలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇలా టీపీసీసీని, తెలంగాణ ప్రభుత్వాన్ని పూర్తిగా ఢిల్లీ పెద్దలు తమ చేతుల్లో కి తీసుకున్నారని పార్టీలో చర్చ జరుగుతున్నది.అధిష్ఠానం ఆదేశాలను పక్కన పెట్టి ..తాజా పరిణామాలతో ముఖ్యనేత కూడా ఆవేదన చెందినట్టు సమాచారం. ఎంతకాలం ఉన్నా మోసుడు బతుకు తప్పదని, అన్నీ అధిష్ఠానం నిర్ణయానికే వదిలేసి పదవిని పట్టుకొని ఉందామన్నా, అక్కడ ఉండనిచ్చే పరిస్థితి లేదని సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది. 'ఎంతకాలం ఉన్నా మనవాడు కాదని రాహుల్‌గాంధీ అనడం ఏంటి? ఇంత అంతరం పెరిగిన ో అధిష్ఠానం ఆదేశాలను, సూచనలను పక్కనపెట్టి సొంత ఎజెండాతో పరిపాలన చేస్తున్నారని చెప్పుకుంటున్నారు. 16 కీలక శాఖలనుతెచ్చుకున్నారని, ఆయామంత్రుల ప్రమేయం లేకుండా హెచ్‌వోడీల ద్వారా నేరుగా ఆయా శాఖల్లో పనులు చేయించుకుంటున్నారని సమాచారం. అదే సమయంలో మంత్రులతోనూ కటువుగా ఉంటున్నట్టు చర్చ జరుగుతున్నది. వారి పనితీరును మెరుగుపరుచుకోవాలని, స్థానికసంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ఎకడికకడ మంత్రులపైనే ఉంటుందని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది. రూ.కోటికి మించిన ప్రతి బిల్లు కూడా ముఖ్యనేత నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తేనే విడుదల చేస్తామని అధికారులు తేల్చి చెప్పినట్టు చర్చ జరుగుతున్నది. పాదయాత్రలో మీనాక్షిని హైలెట్ చేయడంపైనా ముఖ్యనేత గుర్రుగా ఉన్నట్టు సమాచారం. 'తెలంగాణ ప్రజలు నన్ను చూసి ఓటేశారు, మధ్యలో ఆమె పెత్తనం ఏమిటి?' అని ప్రశ్నిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పరిస్థితులు నానాటికి జటిలం అవుతున్నాయని, రానురాను ఎలాంటి పరిణామాలు సంభవిస్తాయోనని కాంగ్రెస్ నేతలు చర్చించుకుంటున్నారు.

# ఏపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి బెయిల్ మంజూరు



ఏపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి బెయిల్ మంజూరైంది. అక్రమ మైనింగ్ కేసులో ఆయనకు ఏపీ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఏపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి బెయిల్ మంజూరైంది. అక్రమ మైనింగ్ కేసులో ఆయనకు ఏపీ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.దర్యాప్తు అధికారి దగ్గర పాస్‌పోర్టు సరెండర్ చేయాలని కాకాణికి హైకోర్టు షరతు విధించింది. అలాగే ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను దాటి వెళ్లడానికి వీల్లేదని సూచించింది. అలాగే చార్జిషీటు దాఖలు చేసే వరకు నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టవద్దని కండీషన్ పెట్టింది. కాగా, అక్రమ మైనింగ్ కేసులో 85 రోజులుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు జైలులో రిమాండ్‌లో ఉన్నారు. మొత్తం ఎనిమిది ం ఆయనకు బెయిల్ రావడంతో రేపు జైలు నుంచి విడుదలయ్యే అవకాశం కనిపిస్తోంది

# వినాయక విగ్రహాన్ని తరలిస్తుండగా కరెంట్ షాక్.. ఇద్దరు యువకులు దుర్మరణం



శ్రీకృష్ణాష్టమి వేడుకుల్లో విషాదం మరువకముందే బండ్లగూడలో మరో ఘటన చోటుచేసుకున్నది. వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తుండగా విద్యుత్ షాక్‌తోఇద్దరు యువకులు మృతిచెందారు. శ్రీకృష్ణాష్టమి వేడుకుల్లో విషాదం మరువకముందే బండ్లగూడలో మరో ఘటన చోటుచేసుకున్నది. వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తుండగా విద్యుత్ షాక్‌త ఇద్దరు యువకులు మృతిచెందారు. కొందరు యువకులు భారీ వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో బండ్లగూడ వద్ద లంబోదరుడి విగ్రహానికి హై టెన్షన్ వైరు తరగలడంతో ట్రాక్టర్‌కు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిని అఖిల్ అనే యువకుడిని దవాఖానకు తరలించారు. మృతులను టోని (21), వికాస్ (20)గా గుర్తించారు. కరెంటు షాక్‌తో ట్రాక్టర్ టైర్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో క్రేన్ సహాయంతో వినాయక విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# నేటినుంచి అగ్రి డిగ్రీకోర్సులకు కౌన్సెలింగ్



వ్యవసాయ, అనుబంధ డిగ్రీకోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం నుంచి 23 వరకు రాజేంద్రనగర్ వర్సిటీ ఆడిటోరియంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు రిజిస్ట్రార్ విద్యాసాగర్ ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యూనివర్సిటీ : వ్యవసాయ, అనుబంధ డిగ్రీకోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం నుంచి 23 వరకు రాజేంద్రనగర్ వర్సిటీ ఆడిటోరియంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు రిజిస్ట్రార్ విద్యాసాగర్ ప్రకటనలో తెలిపారు. అగ్రి వర్సిటీతోపాటు పీవీ నర్సంహరావు, కొండాలక్ష్మణ్ ఉద్యాన వర్సిటీ పరిధిలోని వివిధ వ్యవసాయ కోర్సులకు తొలి దశ సంయుక్త కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.వ్యవసాయ కూలీల పిల్లలకు తొలిసారిగా బీఎస్సీ(అగ్రికల్చరల్), బీటెక్(ఫుడ్ టెక్నాలజీ) సీట్లలో ప్రత్యేక కోటా 15% అమలుచేస్తున్నట్టు తెలిపారు. వివరాలకు వర్సిటీ ను సంప్రదించాలని సూచించారు

# రాత్రికిరాత్రే పాపన్న విగ్రహంపై నిర్ణయం!..



గౌడన్నల వ్యతిరేకతను ముందుగానే పసిగట్టిన ప్రభుత్వం రాష్ట్రంలోని గౌడన్నల, కల్లుగీత కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకతను పసిగట్టిన కాంగ్రెస్ సర్కార్.. రాత్రికి రాత్రే సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ శంకుస్థాపనకు నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలోని గౌడన్నల, కల్లుగీత కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకతను పసిగట్టిన కాంగ్రెస్ సర్కార్.. రాత్రికి రాత్రే సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ శంకుస్థాపనకు నిర్ణయం తీసుకున్నది. అప్పటికప్పుడే ఆగమేఘాలపై ఆహ్వాన పత్రికలు పంపించనట్టు విశ్వసనీయ సమాచారం. తెలంగాణ గౌడన్నల ఆత్మగౌరవ ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటు విషయం.. తొలుత కాంగ్రెస్ సర్కార్‌కు ఇష్టం లేదన్నట్టుగా తెలిసింది. పాపన్నగౌడ్ 375వ జయంతిని మొక్కుబడిగానే అధికారికంగా నిర్వహించి వదిలేద్దామనే ఆలోచనలో మొన్నటివరకూ ఉన్నట్టు సమాచారం. ఇటీవల ప్రభుత్వ వైఖరి గౌడన్నలకు, కల్లుగీత కార్మికులకు వ్యతిరేకంగా మారుతున్నది. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాలపై రాష్ట్రవ్యాప్తంగా గౌడన్నలు ఆగ్రహంతో ఉన్నారన్న సమాచారం ప్రభుత్వ పెద్దలకు చేరుతూనే ఉన్నది. ఈ క్రమంలో పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు చేయకపోతే గౌడన్నల ఆగ్రహం కట్టలు తెంచుకునే ప్రమాదం ఉన్నదని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ గ్రహించినట్టు తెలిసింది.

**బీఆర్ఎస్ హయాంలోనే స్థలం,నిధుల కేటాయింపు**

ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎప్పటినుంచో పోరాటాలు జరుగుతున్నాయి. దీంతో విగ్రహ ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలం, నిధులు కేటాయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు కావస్తున్నా, పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుపై తాత్సారం చేస్తూ వచ్చింది. దీనిపై మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బీసీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచారు. ఈ నేపథ్యంలోనే గత శనివారం శ్రీనివాస్‌గౌడ్, గౌడ నేతలు కలిసి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకో సం నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. అక్కడే గత ప్రభు త్వం విగ్రహానికి, స్థలానికి విడుదల చేసిన నిధులకు సంబంధించిన జీవో కాపీని చూపుతూ నినాదాలు చేశారు. ఈ అంశాలన్నీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారుతుండటం తో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ తేరుకొని, స్వ యంగా సీఎం రేవంత్‌రెడ్డి వద్దకు వెళ్లి, మొత్తం పరిస్థితిని వివరించినట్టు తెలిసింది

# దెయ్యాల కొంపలను తలపించే నిర్జన కట్టడాలు





ప్రపంచంలో ఎన్నో భారీ కట్టడాలు ఉన్నాయి. వీటిలో ప్రజల సామూహిక అవసరాల కోసం నిర్మించినవి కొన్ని, ప్రైవేటు వ్యక్తుల విలాసాల కోసం నిర్మించుకున్నవి మరికొన్ని. మనుషుల సంచారం ఉన్నప్పుడే ఎంతటి కట్టడానికైనా కళాకాంతులు ఉంటాయి. మనిషి అలికిడైనా లేని కట్టడాలు దయ్యాల కొంపలను తలపిస్తాయి. ఎంతో వ్యయప్రయాసలతో నిర్మించినా, మనిషి అలికిడి లేకపోవడం వల్ల కళ తప్పిన కొన్ని నిర్జన నిర్మాణాల గురించి తెలుసుకుందాం.

**ఆర్ఫియమ్ థియేటర్**

ప్రపంచంలో ఇంకా సినిమా ప్రభావం మొదలవక ముందు నాటక ప్రదర్శనల కోసం నిర్మించిన రంగస్థల కేంద్రం 'ఆర్ఫియమ్ థియేటర్'. ఇది అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రం న్యూబెడ్‌ఫోర్డ్‌లో ఉంది. దీనిని న్యూబెడ్‌ఫోర్డ్‌లోని ఫ్రెంచ్ షార్ప్‌షూటర్స్ క్లబ్ నిర్మించింది. తర్వాత దీనిని బోస్టన్‌కు చెందిన ఆర్ఫియమ్ సర్క్యూట్‌కు లీజుకిచ్చింది. సరిగా 'టైటానిక్' ఓడ మునిగిపోయిన రోజునే%-% 1912 ఏప్రిల్ 15న ఈ థియేటర్ ప్రారంభమైంది. నాటి నుంచి యాభయ్యేళ్ల పాటు 1962 వరకు ఇక్కడ విరివిగా నాటక ప్రదర్శనలు జరిగేవి. సినిమా, టెలివిజన్ ప్రభావం పెరగడంతో 1959 నాటికే దీని ప్రాభవం క్షీణించింది. నష్టాలతో నడపలేక 'ఆర్ఫియమ్' యాజమాన్యం 1962లో దీనిని మూసేసింది. అప్పటి నుంచి ఈ కట్టడం జనసంచారం లేక బోసిపోయి, శిథిలావస్థకు చేరుకుంది.

**సాథోర్న్ యూనిక్ టవర్**

దాదాపు ముప్పయ్యేళ్ల కిందట 'బూమ్' బుడగ విస్తరించినప్పుడు థాయ్‌లండ్ ఆర్థిక వ్యవస్థ కూడా కాసుల గలగలలతో కళకళలాడేది. స్థిర చరాస్తి రంగాల్లోకి పెట్టుబడుల ప్రవాహం ఉద్ధృతంగా సాగేది. రియల్ ఎస్టేట్ రంగం మూడు వెంచర్లు, ఆరు అపార్ట్‌మెంట్లలా ఒక వెలుగు వెలిగేది. ఆ కాలంలోనే బ్యాంకాక్‌లో ఈ నలభై అంతస్తుల కట్టడం రూపుదిద్దుకుంది. బ్యాంకాక్ నగరం నడిబొడ్డున చావోఫ్రాయా నదికి చేరువలో భారీ స్థాయిలో సంపన్నుల విలాసాలకు అనువుగా ఈ అపార్ట్‌మెంట్ భవన నిర్మాణాన్ని తలపెట్టారు.నిర్మాణం ఇంకా కొనసాగుతున్న దశలోనే 'బూమ్' బుడగ బద్దలైంది. అపార్ట్‌మెంట్ నిర్మాణ కార్యక్రమానికి నిధులు నిలిచిపోయాయి. సాథోర్న్ యూనిక్ కంపెనీ ఈ భవన నిర్మాణ కార్యక్రమాన్ని సిఫ్కా కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించింది. డబ్బులు ముట్టకపోవడంతో సిఫ్కా కన్‌స్ట్రక్షన్ కంపెనీ 1997లో నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేసింది. ఆ తర్వాత దీనిని పూర్తి చేయడానికి సాథోర్న్ యూనిక్ కంపెనీ ఎన్ని ప్రయత్నాలు చేసినా, అవేవీ సఫలం కాలేదు. ఫలితంగా ఈ కట్టడం కళతప్పి, 'ఘోస్ట్ టవర్'గా మిగిలింది.

**వాన్లీ యూఎఫ్ఓ విలేజ్**

అప్పుడపుడు ఆకాశంలో 'అన్‌ఐడెంటిఫైడ్ ఫ్లైయింగ్ ఆబ్జెక్ట్స్' (యూఎఫ్ఓలు) కనిపించినట్లుగా వార్తలు వస్తుంటాయి. యూఎఫ్ఓలను నేల మీద ఉండగా చూసినవాళ్లు ఎవరూ లేరు. అలాంటిది యూఎఫ్ఓలో బస చేసినవారు ఉండటమనే ప్రశ్నే లేదు. యూఎఫ్ఓలు నేల మీదకు వస్తే, వాటిని చూడాలని, కుదిరితే వాటిలో కాలం గడపాలని కోరుకునేవారు తక్కువేమీ కాదు. అలాంటివారి కోరిక తీర్చాలనే ఉద్దేశంతోనే తైవాన్‌కు చెందిన హుంగ్ కువో గ్రూప్ రాజధాని తైపీ నగరానికి చేరువలోని సాంఝీలో యూఎఫ్‌లో ఆకారంలో నిర్మించిన భవంతులతో రిసార్ట్ నిర్మాణం తలపెట్టింది.ఈ రిసార్ట్‌లో యూఎఫ్‌లోను తలపించేలా గూళ్లలాంటి చిన్న చిన్న ఇళ్లను నిర్మించడానికి 1978లో పనులు ప్రారంభించింది. కొన్ని ఇళ్ల నిర్మాణం పూర్తిచేసింది కూడా! ఆర్థిక ఇబ్బందులతో పాటు ఈ ప్రదేశంలో ఆత్మహత్యలు, వాహన ప్రమాదాలు వంటి వరుస దుస్సంఘటనలు ఎదురవడంతో 1980లోనే ఈ నిర్మాణాన్ని నిలిపివేసింది. అప్పటి నుంచి ఇక్కడ యూఎఫ్ఓ ఆకారంలో నిర్మించిన ఇళ్లన్నీ ఖాళీగా మిగలడంతో పాడుబడిన దశకు చేరుకున్నాయి. ఈ కట్టడాలపై అనేక వదంతులు ప్రచారంలో ఉండటంతో స్థానికులు సైతం ఇక్కడకు రావడానికి భయపడతారు.

**ర్యుగ్యాంగ్ హోటల్**

ఉత్తర కొరియా రాజధాని ప్యోంగ్‌యాంగ్ నగరం నడిబొడ్డున శిఖరంలా నిలిచి కనిపించే ఈ హోటల్‌లో ఇప్పటి వరకు అతిథులెవరూ అడుగుపెట్టలేదు. ఉత్తర కొరియా ప్రస్తుత అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ తండ్రి కిమ్ ఇల్ సుంగ్ హయాంలో దేశానికే తలమానికంలా నిలిచేలా ఉండాలనే ఉద్దేశంతో ఈ నూట్యైదు అంతస్తుల హోటల్ భవంతి నిర్మాణాన్ని 1987లో ప్రారంభించారు.దేశానికి తరచుగా ఆర్థిక కష్టాలు ఎదురవడంతో ఈ హోటల్ నిర్మాణానికి అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతూ వచ్చాయి. కుంటుతూ కుంటుతూనే ఇందులో మూడువేల గదులను,

ప్రతి గదికి బయటివైపు మూడువేల గాజు పలకలను కళ్లు జిగేల్‌మనిపించేలా నిర్మించారు. ఇందులో ఐదు రివాల్వింగ్ రెస్టరెంట్లను కూడా నిర్మించారు.దీర్ఘకాలం పనులు నిలిచిపోయాక, కిమ్ జాంగ్ ఉన్ పాలన మొదలయ్యాక అర్ధాంతరంగా నిలిచిపోయిన దీని పనులు మళ్లీ మొదలయ్యాయి. పాతికేళ్ల కిందట మొదలైన ఆ పనుల్లో భాగంగా హోటల్ బయటివైపు నిర్మాణాన్ని కూడా పూర్తిచేశారు. అయితే, ఈ హోటల్ కార్యకలాపాలేవీ ఇంకా ప్రారంభం కాలేదు. ఇప్పటికీ చక్కగా నివాసయోగ్యంగా ఉన్నా, మనిషి అలికిడి లేకుండా మిగిలిన ఈ హోటల్‌ను 'హోటల్ ఆఫ్ డూమ్'గా అభివర్ణిస్తూ పాశ్చాత్య మీడియాలో కథనాలు కూడా వచ్చాయి.

**సిటీహాల్ సబ్‌వే స్టేషన్**

ఇది అమెరికాలోని న్యూయార్క్ నగరంలో స్థానిక రైళ్ల రాకపోకల కోసం నిర్మించిన భూగర్భ రైల్వేస్టేషన్. దీనిని 1904లో నిర్మించారు. అప్పట్లో ఇది ప్రయాణికులతో కిటకిటలాడుతూ కనిపించేది. వంపు తిరిగిన దీని ప్లాట్‌ఫామ్ కారణంగా పొడవాటి రైళ్లు నిలిపేందుకు సానుకూలత లేకపోవడమే దీని లోపం. జనాభాకు తగినట్లుగా రైళ్లకు బోగీలు పెంచాల్సిన పరిస్థితులు ఏర్పడటంతో 1945లోనే ఈ స్టేషన్ మూతబడింది.నాటి నుంచి ఇది నిర్మానుష్యంగా మిగిలింది.

ఈ రైల్వేస్టేషన్‌కు అప్పట్లో జార్జ్ లూయిస్ హీన్స్, క్రిస్టఫర్ గ్రాంట్ లా ఫార్జ్ అనే ఫ్రెంచ్ ఆర్కిటెక్ట్‌లు రూపకల్పన చేశారు. పైకప్పుకు వేలాడే ఇత్తడి షాండ్లియర్లు, నున్నని రాతి పలకలతో నిర్మించిన గచ్చు, విశాలమైన ప్రవేశమార్గం ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఆనాటి రవాణా వ్యవస్థ వైభవానికి ఆనవాలుగా నిలిచి ఉన్నాయి. రైళ్ల రాకపోకలు నిలిచిపోయాక కళ తప్పిన ఈ స్టేషన్ ఇప్పుడు కొంత శిథిలావస్థకు చేరుకుంది.

# మెట్లు దిగితే సముద్రం..! కళ కోసం అక్కడకు వెళ్లాల్సిందే..




ప్రపంచంలో కడలి తీరాలు ఎన్ని ఉన్నా పర్యాటకులు మెచ్చే బీచ్‌లకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుంది. గ్రీస్‌లోని శాంటోరిని ద్వీపంలో ఉన్న అమూడీ బీచ్ అలాంటిదే. నిజానికి ఇది ఒక చిన్న నౌకాశ్రయం. ఓయా అనే గ్రామానికి ఆనుకుని ఉన్న ఈ బీచ్‌కి వెళ్లాలంటే 300 మెట్లు దిగితే చాలు. నడవలేని వారు మరోదారిలో వాహనాలపైన కూడా వెళ్లొచ్చు. ఇక్కడ రాక్ జంపింగ్ ఫేమస్. ఓయా కొండ మీద నుంచి ఈ బీచ్‌లోకి చాలామంది ఔత్సాహికులు దూకుతుంటారు. ఇక్కడ సాయంత్రం వేళల్లో సరదాగా సేదతీరే స్థానికులతో, ప్రకృతి ఆస్వాదించే పర్యాటకులతో కిటకిటలాడుతుంది. ఇక్కడ అనేక ఫిష్ టావర్న్‌లు సందర్శకులను ఆకట్టుకుంటాయి. రుచుల ప్రియులకు తాజా చేపలను, సంప్రదాయ గ్రీకు రెసిపీలతో వండి వడ్డిస్తుంటారు రెస్టారెంట్‌లోని షెఫ్స్. ఇక్కడి నుంచి సూర్యాస్తమయం చాలా అందంగా కనిపిస్తుంది. ఇక్కడికి ఒక్కసారి వెళ్తే కచ్చితంగా మరోసారి వెళ్లాలనే ఆశ పుడుతుందట! నిజానికి ఈ బీచ్‌కి వెళ్లిన పర్యాటకులు ఓయా గ్రామస్థుల ఆదృష్టానికి కుళ్లుకోకుండా ఉండలేరేమో!

**కళోత్సాహం**

కళాకారులు ఎప్పుడూ 'శభాష్' అనే ప్రశంసలను, కరతాళ ధ్వనులను కోరుకుంటారు. అలాంటి కళలను అభినందించాలన్నా, ప్రదర్శించాలన్నా ఆగస్టు నెలలో స్కాట్లండ్ వెళ్లాల్సిందే! స్కాట్లండ్ రాజధాని ఎడిన్ బర్గ్‌లో ఆగస్ట్ 1 నుంచి ప్రారంభమైన ఎడిన్ బర్గ్ ఫెస్టివల్ ఫ్రింజ్ వేడుకలు ఆగస్టు 25 వరకు జరగనున్నాయి.సుమారు మూడు వారాల పాటు కొనసాగుతున్న ఈ పండుగలో వేలాదిమంది కళాకారులు, నటులు, హాస్యనటులు, సంగీతకారులు, వివిధ ప్రదర్శకులు పాల్గొంటారు. ఈ ఫ్రింజ్‌లో నాటకాలు, కామెడీ షోలు, సంగీత ప్రదర్శనలు, నృత్యాలు, సర్కస్‌లు ఇలా మరెన్నో ప్రదర్శనలు ఉంటాయి.ఎడిన్ బర్గ్‌లోని థియేటర్లు, పబ్‌లు, కేఫ్‌లు, వీధులలో ఏర్పాటు చేసే తాత్కాలిక వేదికలు సహా వందలాది ప్రదేశాలలో ప్రదర్శనలు జరుగుతాయి. ఈ పండుగ నూతన ప్రతిభను వెలికితీయడానికి, ప్రయోగాత్మక కళలను ప్రోత్సహించడానికి ఒక గొప్ప అవకాశం. ప్రపంచం నలుమూలల నుంచి కళాకారులు, ప్రేక్షకులు ఈ పండుగకు తరలివస్తారు.

# రోజుకింత 'పీచు' చాలు..!



షుగర్ ఉన్నవారు, లేదా షుగర్ వచ్చే దశకు (ప్రీడయాబెటిస్) చేరుకున్నవారు నిరంతరం జాగ్రత్తగా ఉండటం అవసరం. మందులు సక్రమంగా వేసుకోవాలి. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. తరచు షుగర్ టెస్ట్ చేయించుకుంటుండాలి. ఇదంతా కూడా ఒక ప్రణాళికలా ఉంటుంది. అయితే ఆ ప్రణాళికను పాటిస్తూనే, మీ షుగర్‌ను మీరు నియంత్రణలో ఉంచుకోటానికి ఒక తేలికైన మార్గం కూడా ఉంది.అదేమిటంటే, ఆహారంలోకి మీరు తీసుకునే పీచుపదార్థాలను (డైటరీ ఫైబర్) మరికాస్త ఎక్కువ చేయటం! 'అమెరికన్ డయబెటిస్ అసోసియేషన్' (ఎ.డి.ఎ.) తాజాగా పూర్తి చేసిన ఒక అధ్యయనం ప్రకారం.. షుగర్ ఉన్నవారు లేదా షుగర్ వచ్చే దశలో ఉన్నవారు డైటరీ ఫైబర్‌ను ఎక్కువగా తీసుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుందని వెల్లడైంది.

**డైటరీ ఫైబర్ అంటే?**

పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, చిక్కుళ్లు వంటి శాకాహారాల్లో కనిపించే ఒక రకమైన కార్బోహైడ్రేటే.. డైటరీ ఫైబర్. ఇతర కార్బోహైడ్రేట్ల (పిండి పదార్థాల) మాదిరిగా ఈ డైటరీ ఫైబర్ మీ శరీరంలో త్వరగా జీర్ణం కాకపోగా, ఇది మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచటానికి తోడ్పడుతుంది. మీ రక్తప్రవాహంలోకి చక్కెర ప్రవేశించే వేగాన్ని నెమ్మదింపజేస్తుంది జీర్ణకోశంలోని మంచి బాక్టీరియాకు దన్నుగా ఉంటుంది.

**అధ్యయనంలో ఏం తేలింది?**

అధ్యయనం కోసం ఎ.డి.ఎ. పరిశోధకులు డయాబెటిస్ లేదా ప్రీడయాబెటిస్ ఉన్న 3,000 కంటే ఎక్కువమంది అమెరికన్‌ల ఆరోగ్య వివరాలను అనేక ఏళ్ల పాటు నిశితంగా పరిశీలించారు. వారు ఎంత ఫైబర్‌ను తీసుకున్నారు, వారిలో ఎంతమంది ఎంతకాలానికి మరణించారు, మరణించినవారు ఏదైనా ఇతర కారణం వల్ల మరణించారా లేదా గుండె జబ్బుల వల్ల మరణించారా అన్నది చూశారు.ఫలితాలు స్పష్టంగా ఉన్నాయి. వాటి ప్రకారం, ఎక్కువ ఫైబర్ తీసుకున్న వ్యక్తులు ఏ కారణం చేతనైనా చనిపోయే ప్రమాదం చాలా తక్కువగా ఉంది. ఇంకా కచ్చితంగా చెప్పాలంటే వారు ప్రతిరోజూ తీసుకునే ప్రతి అదనపు గ్రాము ఫైబర్‌కు, వారు మరణించే అవకాశం దాదాపు 2 శాతం తగ్గింది.

**ఫైబర్‌తో గుండె ఆరోగ్యం**

హృద్రోగ మరణాల విషయానికి వస్తే... ఫైబర్‌కు, గుండె ఆరోగ్యానికి మధ్య సంబంధం కొంచెం సంక్లిష్టంగానే ఉంది. ఎక్కువ ఫైబర్ తీసుకోవటం వల్ల మరణ ప్రమాదం తగ్గింది కాని, అయితే అది ఒక నిర్దిష్ట పరిమితి వరకే. ఫైబర్ వల్ల గుండెకు చేకూరే ప్రయోజనాలు రోజుకు దాదాపు 26 గ్రాముల ఫైబర్‌తో ఆగిపోయాయి.ఫైబర్ అంతకు మించితే ప్రయోజనం లేకపోగా, ప్రమాదం పెరిగే అవకాశం కనిపించింది. అయినప్పటికీ ఇది పూర్తిగా నిర్ధారణ కాని విషయంగానే మిగిలింది. దీనిని బట్టి ఫైబర్ గుండెకు మంచిదే అయినప్పటికీ, ఎక్కువ తీసుకోవడం అన్నది అంత మంచిది కాకపోవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.

**ఇలా చేయండి**

మీకు ఫైబర్‌ను తీసుకునే అలవాటు లేకపోతే, కడుపులో అసౌకర్యాన్ని నివారించటం కోసం మొదట కొద్ది మొత్తంలో ఫైబర్‌ను మీ ఆహారంలో చేర్చుకోండి.మీ జీర్ణ వ్యవస్థలోకి చేరిన ఫైబర్ క్రియాశీలం అవటానికి నీరు తాగటం అవసరం.ఫైబర్ ఫలితాన్ని సంపూర్ణంగా పొందటానికి పండ్ల రసాలు కాకుండా పండ్లుగా తినండి. అలాగే మీ ఆహారంలో కూరగాయలు ఎక్కువగా ఉండేటట్లు చూసుకోండి.తృణధాన్యాలను ఎంచుకోండి. తెల్ల బియ్యం, బ్రెడ్ నుండి బ్రౌన్ రైస్, హోల్ - వీట్ బ్రెడ్‌కు మారండి.చిక్కుళ్లను మీ ఆహారానికి జోడించండి. బీన్స్, కాయధాన్యాలు, సెనగల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. మాంసకృత్తులు కూడా దండిగా ఉంటాయి.

**తీసుకోవలసిన జాగ్రత్తలు**

ఒకేసారి ఎక్కువ ఫైబర్ తీసుకోవడం వల్ల ఉబ్బరం లేదా కడుపులో గ్యాస్ వస్తుంది. కనీసం ఫైబర్ మీకు అలవాటయ్యే వరకైనా పూర్తి మొత్తం ఫైబర్‌ను తీసుకోకండి.అధిక మోతాదులో ఫైబర్ తీసుకోవడం వల్ల కాల్షియం లేదా ఇనుము వంటి కొన్ని ఖనిజాల శోషణ (శరీరం పీల్చుకోవటం) తగ్గుతుంది. కాబట్టి సమతులం అన్నది కీలకం.డయాబెటిక్ గ్యాస్ట్రోపరేసిస్ (తిన్న తర్వాత కడుపు ఎంతకూ ఖాళీ అయినట్లు ఉండకపోవటం) వంటి కొన్ని పరిస్థితులు ఉన్నవారు ఫైబర్ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. తేడా వస్తే వైద్యుడిని సంప్రదించాలి.

**ఎంత ఫైబర్ తీసుకోవాలి?**

తాజా అధ్యయనం ఆధారంగా, రోజుకు 25 నుండి 26 గ్రాముల ఫైబర్ తీసుకోవటం సురక్షితం, ప్రభావవంతం అని తెలుస్తోంది. అనేక ఆరోగ్య సంస్థల సిఫారసులకు అనుగుణంగా ఈ మోతాదును నిర్ణయించారు. డయాబెటిస్ లేదా ప్రీడయాబెటిస్ ఉన్నవారు తమ ఆహారంలోకి ఫైబర్‌ను తగినంతగా తీసుకోవటం వల్ల రక్తంలో షుగర్ నియంత్రణ ఒక సహజ ప్రక్రియగా జరిగిపోతుంది.కొంతమందికి సాధారణ స్థాయిలో ఫైబర్ తీసుకుంటే సరిపోతుంది. కొంతమంది ఎక్కువ మోతాదులో ఫైబర్‌ను తీసుకోవలసిన అవసరం ఉంటుంది. ఈ విషయంలో వైద్యుడిని సంప్రదించటం తప్పనిసరి. నేడు మీరు ఫైబర్ తీసుకుంటే అది మీ రేపటి జీవితానికి ఆరోగ్యకరమని గుర్తుంచుకోండి.

# ఎపాక్సీ రెసిన్ ఆర్ట్



ఎపాక్సీ రెసిన్ ఆర్ట్ ఇటీవల ఒక ట్రెండ్‌గా మారింది. ఈ కళలోని ప్రత్యేక ఆకర్షణ అనేక సృజనాత్మక ఆలోచనలకు రూపం ఇస్తోంది. మనసుకు నచ్చిన కళాఖండాలతో ఇంటి అలంకరణను మార్చుకోవడానికి ఈ ఆర్ట్ వీలు కల్పిస్తుంది. అబ్‌స్ట్రాక్ట్ పెయింటింగ్స్, ఫంక్షనల్ డెకర్ లేదా ఫ్యాన్సీ వస్తువులైనా ఎపాక్సీ రెసిన్ కళ ఇంటికి కొత్త అందాన్ని తీసుకురాగలదు. రెసిన్‌ను ప్లాస్టిక్, వార్నిష్ వంటి అంటుకునే పదార్థాలు, ఇతర ఉత్పత్తుల తయారీలోనూ ఉపయోగిస్తారు. ఎపాక్సీ రెసిన్ అనేక పొరలతో కూడి ఉంటుంది.

**గోడ మీద ప్రకృతి అందాలు**

ఎపాక్సీ రెసిన్‌తో వాల్‌మీదకు ప్రకృతి దృశ్యాలను తీసుకురావచ్చు. నదీ నదాల అందాన్ని, నీటి కదలికను అనుకరించేలా, మంత్రముగ్ధులను చేసేలా ఈ ఆర్ట్ ద్వారా మన ముందుకు తీసుకువస్తున్నారు కళాకారులు.

**వాడిపోని పూల సొగసు**

సున్నితమైన పువ్వులను ఈ ఆర్ట్‌లో ఉపయోగించవచ్చు. పువ్వులను, కొమ్మలను ఎపాక్సీ రెసిన్‌తో కలిపితే అందమైన రూపం మీ ముందు ఉంటుంది. ఈ ప్రత్యేకమైన టెక్నిక్ పువ్వుల సహజ సౌందర్యాన్ని కాపాడుతుంది. అద్భుతమైన వాల్ హ్యాంగింగ్స్‌ను సృష్టించడానికి ఎపాక్సీ రెసిన్ ఆర్ట్ మెటీరియల్స్ మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఎపాక్సీ రెసిన్‌తో గోడ గడియారాలు, పెయింటింగ్స్, హ్యాంగింగ్స్ వంటి ఎన్నో రకాల అలంకరణ వస్తువులను తయారు చేయవచ్చు.

**డిజైనర్ ఫర్నిచర్**

సముద్రపు గవ్వలు, గులకరాళ్లు, పువ్వులు, లతలు వంటి సహజ వస్తువులను నిగనిగలాడే ఎపాక్సీ రెసిన్‌తో టేబుల్ టాప్స్, చెయిర్స్‌కి అద్భుతమైన అందాన్ని తీసుకురావచ్చు.

**ఎపాక్సీ రెసిన్ ఆర్ట్ ఐడియాలు**

ఎపాక్సీ రెసిన్ ఆర్ట్ వాల్ ఆర్ట్, ఫర్నిచర్‌కు మాత్రమే పరిమితం కాదు. వేడుకలలో ప్రత్యేకంగా నిలిచే ట్రేలు, ఇతర డెకర్ ఉత్పత్తులను రెసిన్‌తో తయారు చేయవచ్చు. ఈ కస్టమైజ్డ్ డిజైన్స్‌కి మార్కెట్‌లో మంచి ఆదరణ లభిస్తోంది.

# వర్షాకాలంలో బెస్ట్ షూస్ ఇవే..!

**జల్లుల్లో జంపింగ్ ఫ్రెండ్స్!**



చినుకుల్లో తడుస్తూ మురిసి పోవాలనేది చిన్నారులకుండే సరదా! కాని, అదే సమయానికి పాదాలను స్లిప్పరీ చెప్పులు ఉంటే? చినుకుల ఆనందం కాస్త చిటపట చిరాకుగా మారిపోతుంది. అడుగు జారిందంటే, వెంటనే అమ్మ చేసిన వడలు చేతిలో కాదు, చెంప మీద వేడి వేడిగా ఉంటాయి.ఈ పరిస్థితి రాకుండా ఉండాలంటే, మీ దగ్గర తప్పకుండా ఈ 'స్లిప్ ఆన్ క్యాజువల్ షూస్' ఉండాలి. చూడగానే వావ్ అనిపించే కలర్, డిజైన్స్‌తో ఎంతో స్టయిల్‌గా ఉంటాయి. లేసులూ లేవు, హడావిడీ లేదు. ఇవి వేసుకొని అడుగు బయట పెడితే, ఇక ఎలాంటి వర్షమొచ్చినా జారిపడే ప్రమాదం ఉండదు. మట్టిలో దూకినా, బూట్లు ఏమాత్రం గోల చేయవు. పిల్లల వయసుకు తగ్గట్టు, వివిధ సైజుల్లో లభిస్తాయి. ధర రూ.799 మాత్రమే!

## ల్యాప్స్ పాలసీలపై ఎల్ఐసీ ప్రత్యేక ఆఫర్లు




బీమా దిగ్గజం ఎల్ఐసీ..ల్యాప్స్ పాలసీలు పునరుద్ధరించుకునేవారికి ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నెల 18 నుంచి అక్టోబర్ 17 వరకు మూడు నెలల పాటు వ్యక్తిగత ల్యాప్స్ పాలసీల లేట్ ఫీజుపై 30 శాతం వరకు తగ్గింపునిస్తున్నది.బీమా దిగ్గజం ఎల్ఐసీ.. ల్యాప్స్ పాలసీలు పునరుద్ధరించుకునేవారికి ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నెల 18 నుంచి అక్టోబర్ 17 వరకు మూడు నెలల పాటు వ్యక్తిగత ల్యాప్స్ పాలసీల లేట్ ఫీజుపై 30 శాతం వరకు తగ్గింపునిస్తున్నది. అలాగే నాన్-లింక్డ్ ఇన్సూరెన్స్ పాలసీలపై 30 శాతం లేట్ ఫీజు లేదా గరిష్ఠంగా రూ.5 వేల వరకు రాయితీ పొందవచ్చునని తెలిపింది.చెల్లింపులు జరపనప్పటి నుంచి ఐదేండ్లు లోపు పాలసీలు మాత్రమే ఈ ప్రత్యేక ఆఫర్ కింద చెల్లించుకోవచ్చును. దీంట్లోభాగంగా లక్ష రూపాయల వరకు 30 శాతం లేదా రూ.3,000, రూ.1,00,001 నుంచి రూ.3 లక్షల వరకు 30 శాతం లేదా రూ.4 వేలు, రూ.3,00,001 ఆ పై ప్రీమియంపై 30 శాతం లేదా రూ.5 వేల వరకు రాయితీ పొందవచ్చునని ఒక ప్రకటనలో వెల్లడించింది

## తగ్గనున్న ఏసీల ధరలు!



జీఎస్టీ స్లాబ్‌లు మారితే ఏసీల ధరలు రూ.2,500 వరకు తగ్గే వీలున్నది. ప్రస్తుతం ఏసీలపై 28 శాతం జీఎస్టీ విధిస్తుండగా, న్యూఢిల్లీ, ఆగస్టు 18: జీఎస్టీ స్లాబ్‌లు మారితే ఏసీల ధరలు రూ.2,500 వరకు తగ్గే వీలున్నది. ప్రస్తుతం ఏసీలపై 28 శాతం జీఎస్టీ విధిస్తుండగా, త్వరలో ఈ స్లాబ్‌ను ఎత్తివేస్తామని కేంద్రం చెబుతున్నది.దీంట్లో ఉన్న మెజారిటీ వస్తువులు 18 శాతం స్లాబ్‌లోకి మారనున్నాయి. దీంతో ఏసీలపై 10 శాతం వరకు జీఎస్టీ తగ్గే అవకాశాలున్నాయి

## ఏఏఏఐ బోర్డులోకి మళ్లీ శ్రీనివాస్ స్లోకా అడ్వైర్టైజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్



అడ్వైర్టైజింగ్ ఏజెన్సీస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఏఏఏఐ) బోర్డు డైరెక్టర్‌గా మళ్లీ ఎంపికయ్యారు. గడిచిన 30 ఏండ్లుగా ప్రకటనలో విభాగంలో సేవలు అందిస్తున్న ఆయన..దేశీయ ప్రకటనల రంగంలో తనదైన ముద్రవేశారు. స్లోకా అడ్వైర్టైజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్%ొ% అడ్వైర్టైజింగ్ ఏజెన్సీస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఏఏఏఐ) బోర్డు డైరెక్టర్‌గా మళ్లీ ఎంపికయ్యారు. గడిచిన 30 ఏండ్లుగా ప్రకటనలో విభాగంలో సేవలు అందిస్తున్న ఆయన.. దేశీయ ప్రకటనల రంగంలో తనదైన ముద్రవేశారు. ప్రకటనలో రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏఏఏఐ బోర్డుకు తిరిగి ఎన్నికవడం, విశిష్ఠ నాయకులతో కలిసి పనిచేయడం గౌరవంగా భావిస్తాను. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైనా శ్రీనివాసన్ కే స్వామికి ప్రత్యేక అభినందనలు. ప్రకటనల పరిశ్రమల ఇతర దిగ్గజాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్టు, నైతిక, ప్రగతిశీల వాతావరణాన్ని పెంపొందించడానికి నిరంతరంగా కృషి చేయనున్నట్టు చెప్పారు

## మోంత్రా ఎలక్ట్రిక్ షోరూం




మురుగప్పా గ్రూపునకు చెందిన కమర్షియల్ చిన్నస్థాయి ఎలక్ట్రిక్ వాహన విక్రయ సంస్థ మోంత్రా ఎలక్ట్రిక్ రాష్ట్ర మార్కెట్లోకి అడుగుపెట్టింది. తన తొలి ఎక్స్‌క్లూజివ్ ఎలక్ట్రిక్ స్మాల్ కమర్షియల్ వెహికల్(ఈఎస్‌సీవీ) షోరూంను హైదరాబాద్‌లో సోమవారం ప్రారంభించింది. మురుగప్పా గ్రూపునకు చెందిన కమర్షియల్ చిన్నస్థాయి ఎలక్ట్రిక్ వాహన విక్రయ సంస్థ మోంత్రా ఎలక్ట్రిక్ రాష్ట్ర మార్కెట్లోకి అడుగుపెట్టింది. తన తొలి ఎక్స్‌క్లూజివ్ ఎలక్ట్రిక్ స్మాల్ కమర్షియల్ వెహికల్(ఈఎస్‌సీవీ) షోరూంను హైదరాబాద్‌లో సోమవారం ప్రారంభించింది.ఈ షోరూంలో సింగిల్ చార్జింగ్‌తో 245 కిలోమీటర్లు ప్రయాణించే ఏవియేటర్‌ను అందుబాటులో ఉంచింది. ఈ వాహనంపై ఏడేండ్లు లేదా 2.5 లక్షల కిలోమీటర్ల వ్యారెంటీ కూడా కల్పిస్తున్నట్టు టీఐ క్లీన్ మొబిలిటీ చైర్మన్ అరుణ్ మురుగప్పా తెలిపారు

# రిస్క్‌లో 3 లక్షల ఉద్యోగాలు.. భారతీయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావం

**టారిఫ్‌లు కొనసాగితే వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాలకు కష్టాలు**

**ఆటో విడిభాగాల తయారీ, ఎంఎస్ఎంఈలకూ ఇబ్బందులే**

**ఇరు దేశాల మధ్య వాణిజ్య ఆందోళనలపై నిపుణులు**




అమెరికాలోకి వచ్చే భారతీయ వస్తూత్పత్తులపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు.. లక్షల్లో ఉద్యోగాలను ప్రమాదంలో పడేస్తున్నాయి. టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే దేశీయ ఎగుమతులపై తీవ్ర ప్రభావం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారిప్పుడు అమెరికాలోకి వచ్చే భారతీయ వస్తూత్పత్తులపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు.. లక్షల్లో ఉద్యోగాలను ప్రమాదంలో పడేస్తున్నాయి. టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే దేశీయ ఎగుమతులపై తీవ్ర ప్రభావం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారిప్పుడు. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌పైనే ప్రధానంగా ఆధారపడిన భారత వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాల్లో 3 లక్షలదాకా ఉద్యోగాలు రిస్క్‌లో పడవచ్చని అంచనా వేస్తుండటం గమనార్హం.

**ఇదీ సంగతి..**

దేశంలో పెద్ద ఎత్తున ఉండే డిమాండ్, అమెరికాయేతర దేశాలకు భారీగా జరుగుతున్న ఎగుమతుల వల్ల సుంకాల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండబోదని కొందరు చెప్తున్నా.. మెజారిటీ విశ్లేషకులు మాత్రం కీలక రంగాలు కుదేలేనన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వాహన విడిభాగాల తయారీ సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)లు ఒడిదొడుకులకు గురి కావచ్చంటున్నారు. ఔషధ రంగం వంటి ఒకట్రెండు ఇండస్ట్రీలపై టారిఫ్‌ల ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చంటూనే.. చివరకు ఐటీ సేవలు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ) కూడా ప్రభావితం కావచ్చని చెప్తుండటం ఆందోళనల్ని రేకెత్తిస్తున్నది.

**కొత్త కొలువుల్లేవ్.. పాత పనులుండవ్**

భారతీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల ఎగుమతుల్లో మెజారిటీ వాటా అమెరికాదే. అందుకే ఆ దేశం టారిఫ్‌లు ఇప్పుడు ఈ రంగాల్లో ప్రకంపనల్ని పుట్టిస్తున్నాయి. పెరిగే సుంకాల భారం.. అమెరికాలో భారతీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల వస్తూత్పత్తుల ధరల్ని పెంచగలవు. ఇదే జరిగితే మార్కెట్‌లో అమ్మకాలు పడిపోతాయి. ప్రత్యామ్నాయంగా అమెరికన్లు ఇతర దేశాల నుంచి వస్తున్న వస్త్ర, రత్నాలు-ఆభరణాల వైపు చూసే వీలున్నది. దీంతో క్షీణించే ఎగుమతులు.. ఉత్పత్తి తగ్గుదలకు దారితీస్తే అంతిమంగా వ్యయ నియంత్రణ, ఉద్యోగుల తొలగింపులు, నష్టాల్లో ఉన్న సంస్థల మూసివేతలే ఉంటాయని ఆయా రంగాల నిపుణులు చెప్తున్నారు. ఈ క్రమంలోనే సుంకాలు ఇలాగే కొనసాగితే దేశీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాల్లో 2 నుంచి 3 లక్షల ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డట్టేనని అంచనా వేస్తున్నారు. ఇక ఉన్న ఉద్యోగాలనే తీసేసే కంపెనీలు.. కొత్తగా నియామకాలకు ఎందుకు వెళ్తాయని కూడా ప్రశ్నిస్తున్నారు. దీంతో ఉద్యోగావకాశాలూ సన్నగిల్లుతాయని పలువురు పేర్కొంటున్నారు. తాత్కాలిక, కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో లాజిస్టిక్ వర్కర్లు, షాప్-ఫ్లోర్ వర్కర్లు, సేల్స్ సిబ్బందికి ఇబ్బందులేనన్న అంచనాలున్నాయి.టెక్స్‌టైల్స్, ఆటో కంపోనెంట్స్, వ్యవసాయ, రత్నాలు-ఆభరణాల రంగాలు అమెరికా సుంకాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే వీలున్నది. టారిఫ్‌లు 6 నెలలు ఇలాగే ఉంటే అత్యధికంగా జీవనోపాధినిస్తున్న వస్త్ర పరిశ్రమల్లో లక్ష ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉన్నది. సూరత్, ముంబై సీప్జ్ వంటి రత్నాల హబ్‌ల్లోనూ పెద్ద ఎత్తున ఉద్యోగులు రిస్క్‌ను ఎదుర్కొంటారు.ఆర్పీ యాదవ్, జీనియస్ హెచ్‌ఆర్‌టెక్ సీఎండీ

ఎలక్ట్రానిక్స్, రత్నాలు-ఆభరణాలు, టెక్స్‌టైల్స్, వాహన విడిభాగాలు, తోలు, పాదరక్షలు, రొయ్యలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు అమెరికా టారిఫ్‌లతో ప్రభావితం అవుతాయి. ఇప్పటికే ఆయా రంగాల్లోని కంపెనీలు వ్యయ నియంత్రణ చేయడం, కొత్త నియామకాల ప్రక్రియను ఆపేస్తున్నాయి.

# ఇక మార్కెట్లోకి ఈజీగా.. బడా సంస్థల ది లిస్టింగ్ నిబంధనల్ని సరళతరం చేసే దిశగా సెబీ




అతి భారీ సంస్థల కోసం మినిమం పబ్లిక్ ఆఫర్ (ఎంపీవో) పరిమాణంపైనున్న నిబంధనల్ని సడలించాలని సోమవారం క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ప్రతిపాదించింది. అలాగే మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ (ఎంపీఎస్) నిబంధనల అమలుకున్న సమయాన్ని కూడా పొడిగించాలని నిర్ణయించింది.

**మినిమం పబ్లిక్ ఆఫర్ పరిమాణం రూల్ ఎత్తివేత?**

అతి భారీ సంస్థల కోసం మినిమం పబ్లిక్ ఆఫర్ (ఎంపీవో) పరిమాణంపైనున్న నిబంధనల్ని సడలించాలని సోమవారం క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ప్రతిపాదించింది. అలాగే మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ (ఎంపీఎస్) నిబంధనల అమలుకున్న సమయాన్ని కూడా పొడిగించాలని నిర్ణయించింది. పబ్లిక్ ఇష్యూకు వచ్చే బడా సంస్థలు వాటాల అమ్మకానికి సంబంధించి ఎదుర్కొంటున్న ఒత్తిడిని తొలగించడానికే ఇదంతా. భారీగా వాటాలను అమ్మకానికి తేవడం ఓ సమస్యగా మారుతున్నది మరి. మార్కెట్‌లో ఆ స్థాయిలో ఇన్వెస్టర్ల నుంచి షేర్ల కొనుగోలుకు డిమాండ్ రాక నష్టాలు లేదా వైఫల్యాలు ఎదురవుతున్నాయి. ఫలితంగా ఆయా సంస్థలు దేశీయ మార్కెట్లలోకి ప్రవేశించలేకపోతున్నాయి. అందుకే పబ్లిక్ ఇష్యూకు ఇంత వాటా అమ్మకం తప్పనిసరి అన్న నిబంధనను తీసేయాలని సెబీ చూస్తున్నది. అయితే ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)లో రిటైల్ కోటాను 35 శాతంగా యథాతథంగానే ఉంచింది. ఈ మేరకు తాజా కన్సల్టేషన్ పేపర్‌లో సెబీ పేర్కొన్నది.

**ఇదీ లెక్క..**

ప్రస్తుతం రూ.50 వేల కోట్లు-లక్ష కోట్ల మధ్య మార్కెట్ విలువ ఉన్న సంస్థలు కనీసం వెయ్యి కోట్ల రూపాయలతో పబ్లిక్ ఇష్యూకు రావాల్సి ఉంటుంది. పోస్ట్-ఇష్యూ క్యాపిటల్ 8 శాతంగా ఉండాలి. 25 శాతం ఎంపీఎస్ లక్ష్యాన్ని ఐదేండ్లలో చేరుకోవాలి. అలాగే లక్ష కోట్లు-రూ.5 లక్షల కోట్ల మధ్య మార్కెట్ విలువ ఉంటే ఇవి వరుసగా రూ.6,250 కోట్లు, 2.75 శాతంగా ఉన్నాయి. పబ్లిక్ ఇష్యూ సమయంలో ఎంపీఎస్ 15 శాతం లోపుంటే ఐదేండ్లలో 15 శాతానికి చేరుకోవాలి. 10 ఏండ్లలో ఎంపీఎస్‌ను 25 శాతానికి చేర్చాలి. ఒకవేళ లిస్టింగ్‌లోనే ఎంపీఎస్ 15 శాతంగా ఉంటే.. ఐదేండ్లలో దాన్ని 25 శాతానికి పెంచాలి. రూ.5 లక్షల కోట్ల కంటే ఎక్కువ మార్కెట్ విలువ ఉన్న సంస్థలు కనీసం రూ.15 వేల కోట్ల పబ్లిక్ ఆఫర్‌తో రావాలి. పోస్ట్-ఇష్యూ క్యాపిటల్ కనీసం 1 శాతంగా ఉండాలి. ఎంపీఎస్ 15 శాతంగా ఉంటే ఐదేండ్లలో 25 శాతానికి పెంచాలి. 15 శాతం లేకుంటే 10 ఏండ్లలో 25 శాతానికి చేర్చాలి.

**మధ్య శ్రేణి సంస్థలు..**

రూ.1,600 కోట్లదాకా మార్కెట్ విలువ ఉన్న సంస్థలు.. ఐపీవోకు వచ్చేటప్పుడే కనీసం 25 శాతం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనను పాటించాలి. రూ.1,600 కోట్లు-లక్ష కోట్ల మధ్య విలువ ఉంటే.. ఎంపీవో 10-25 శాతంగా ఉండొచ్చు. అయితే 3-5 ఏండ్లలో 25 శాతం ఎంపీఎస్‌ను అందుకోవాలి. ఇక వచ్చే నెల 8దాకా సెబీ తమ ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయాన్ని కోరుతున్నది

# అలాగైతే అంతే సంగతి.. మేక్ ఇన్ ఇండియా..

**స్వదేశీ ఉత్పాదకత అన్ని రంగాల్లో పెరిగితే విదేశీ పెట్టుబడులు రావు**

**ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు**



మేక్ ఆల్ ఇండియా నీడ్స్‌గా మారవద్దు: దువ్వూరి సుబ్బారావు 'మేక్ ఇన్ ఇండియా'.. 'మేక్ ఆల్ దట్ ఇండియా నీడ్స్'గా రూపాంతరం చెందవద్దని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. భారతీయ అవసరాలన్నీ ఇక్కడే తీరేలా ఉంటే.. దేశంలోకి విదేశీ పెట్టుబడులు తగ్గిపోతాయని, ఉత్పత్తి సైతం ప్రభావితం కాగలదని హెచ్చరించారు. మేక్ ఇన్ ఇండియా'.. 'మేక్ ఆల్ దట్ ఇండియా నీడ్స్'గా రూపాంతరం చెందవద్దని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. భారతీయ అవసరాలన్నీ ఇక్కడే తీరేలా ఉంటే.. దేశంలోకి విదేశీ పెట్టుబడులు తగ్గిపోతాయని, ఉత్పత్తి సైతం ప్రభావితం కాగలదని హెచ్చరించారు. సోమవారం పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మన అవసరాలన్నీ మనమే, ఇక్కడే తీర్చుకుంటే.. చైనా వంటి దేశాల నుంచి విదేశీ సంస్థల్ని ఆకర్షించి, వారి పెట్టుబడుల్ని ఒడిసి పట్టుకునే అవకాశాన్ని చేజార్చుకుంటామని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోనే 'మేక్ ఇన్ ఇండియా' విజయం పోటీతత్వంపై ఆధారపడి ఉండాలేగానీ, రక్షణాత్మక కోణంలో ఉండరాదని హితవు పలికారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ 'ఆత్మనిర్భర్ భారత్' ఆకాంక్ష.. రక్షణ, ఇంధన తదితర కీలక రంగాల్లో వ్యూహాత్మకంగా నిలదొక్కుకునేలా ఉంటే మంచిదేగానీ, అన్ని రంగాలకు దాన్ని ఆపాదించుకుంటే మాత్రం నష్టపోతామని వ్యాఖ్యానించడం గమనార్హం. అందుకే 'మేక్ ఇన్ ఇండియా' భారతీయ అవసరాలను తీర్చుకోవడానికేగాక, ప్రపంచ అవసరాల కోసం కూడా అన్నట్టుగా ఉండాలని పేర్కొన్నారు.

**ట్రంప్ సుంకాలపై..**

భారతీయ ఎగుమతులకు అతిపెద్ద మార్కెట్‌గా అమెరికానే ఉందన్నారు దువ్వూరి. మొత్తం దేశీయ ఎగుమతుల్లో అమెరికా వాటా దాదాపు 20 శాతంగా ఉంటుందన్న ఆయన.. దేశ జీడీపీలో ఇది 2 శాతానికి సమానమని గుర్తుచేశారు. కాబట్టి ఔషధ, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలకు సుంకాల మినహాయింపున్నా.. అది శాశ్వతం కాదని, తాత్కాలికమేనన్నారు. అందుకే 50 శాతం టారిఫ్‌లు సుమారు సగం దేశ ఎగుమతులను ప్రభావతం చేసే వీలు లేకపోలేదని విశ్లేషించారు. ముఖ్యంగా ఎక్కువమందికి జీవనోపాధిని కల్పిస్తున్న టెక్స్‌టైల్స్, రత్నాలు-ఆభరణాలు, తోలు తదితర రంగాలకు ట్రంప్ టారిఫ్‌లు ఇబ్బందేనన్నారు. కాగా, అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ వస్తూత్పత్తులకు పోటీగా ఉన్న బంగ్లాదేశ్, వియత్నాంలపై అమెరికా సుంకాలు 20 శాతంగా, ఇండోనేషియాపై 19 శాతంగానే ఉన్నాయి. ఏదిఏమైనా 2030 నాటికి భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు వెళ్లాలన్న కల.. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే కలగానే మిగిలిపోయేలా

**రష్యా చమురుపై..**

భారత్ తమ ప్రయోజనాలను ఎవరి కోసం తాకట్టు పెట్టాల్సిన అవసరం లేదన్న దువ్వూరి.. విస్తృత వాణిజ్య ప్రయోజనాల కోసం ఆచరణీయమైన రాజీలకు అంగీకరిస్తే పెద్దగా నష్టమేమీ లేదని అన్నారు. నిజానికి అమెరికా డిమాండ్ చేస్తున్నట్టుగా రష్యా నుంచి ముడి చమురు దిగుమతుల్ని ఆపేసి, గల్ఫ్ దేశాల నుంచి భారత్ దిగుమతి చేసుకుంటే.. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు భగ్గుమనేవని దువ్వూరి వ్యాఖ్యానించారు. అమెరికా, ఒపెక్ రెండింటికి కూడా వేగంగా భారత్ సహా, ఇతర దేశాల మార్కెట్ అవసరాలకు సరిపడా చమురును సరఫరా చేసే సామర్థ్యం లేదన్నారు. అలాగే భారత్ కరెంట్ ఖాతా లోటు పెరిగిపోవడం, డాలర్‌తో పోల్చితే రూపాయి బలహీనపడటం, ద్రవ్యోల్బణం విజృంభించడం వంటి వాటికి ఆస్కారం ఉండేదన్నారు

# లాభాల్లోకి దేశీయ స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 676 పాయింట్లు జంప్.!




దేశీయ స్టాక్ మార్కెట్లు వారంలో తొలిరోజు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 676 పాయింట్లు, నిఫ్టీ 250 పాయింట్లకుపైగా పెరిగింది. దీపావళి నాటికి జీఎస్టీ వ్యవస్థను మారుస్తామన్న కేంద్రం ప్రకటన నేపథ్యంలో ఆటోమొబైల్‌తో పాటు పలు కంపెనీల షేర్లలో భారీగా కొనుగోళ్లకు దారి తీసింది. దేశీయ స్టాక్ మార్కెట్లు వారంలో తొలిరోజు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 676 పాయింట్లు, నిఫ్టీ 250 పాయింట్లకుపైగా పెరిగింది. 676.09 పాయింట్ల లాభంతో 81,273.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 251.20 పెరిగి 24,882.50 వద్ద స్థిరపడింది.దాదాపు 2446 షేర్లు లాభపడ్డాయి. 1,555 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో మారుతి సుజుకి, నెస్లే, హీరో మోటోకార్ప్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఆటో అత్యధికంగా లాభపడ్డాయి. ఐటీసీ, టెక్ మహీంద్రా, ఎటర్నల్, ఎల్ అండ్ టీ, ఎ న్‌టీపీసీ నష్టపోయాయి. ఐటీ, మీడియా, విద్యుత్ మినహా మిగతా అన్ని రంగాలు ఆటో ఇండెక్స్ 4 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్ ఇండెక్స్ 3 శాతం, రియాలిటీ 2 శాతం, మెటల్, ఎఫ్ఎంసీజీ, టెలికాం, ప్రైవేట్ బ్యాంక్ ఒకటి నుంచి 2 శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఒక శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.4 శాతం పెరిగాయి. ఆటో షేర్లకు మంచి డిమాండ్ కనిపించింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా స్టాక్ 8.45 శాతం పెరిగింది. బీఎస్ఈ ఆటో ఇండెక్స్ 4.26 శాతం పెరిగి 56,233.33కి చేరుకుంది. జపాన్‌కు చెందిన నిక్కీ 225 ఇండెక్స్, షాంఘైకి చెందిన ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్ సానుకూలంగా ముగిశాయి. దక్షిణ కొరియాకు చెందిన కోస్పి, హాంకాంగ్‌కు చెందిన హాంగ్ సెంగ్ నష్టపోయింది. యూరోపియన్ మార్కెట్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడ్ 0.62 శాతం పెరిగి బ్యారెల్‌కు 66.25 డాలర్లకు చేరుకుంది

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 20 - 08 - 2025



# వేరే ఏదైనా పని చూసుకోండిరా బాబు

సోషల్ మీడియా వల్ల ఎంత ఉపయోగం ఉందో అంతే అనర్థాలు కూడా ఉన్నాయి. చాలామంది అదేపనిగా నెగిటివ్ కామెంట్స్ పెడుతుంటారు. విపరీతంగా ట్రోల్స్ చేస్తుంటారు. సెలబ్రిటీలు వీటి బారిన ఎక్కువగా పడుతుంటారు. కొందరు వీటిని లైట్ తీసుకుంటే మరికొందరు మాత్రం ఘాటుగా స్పందిస్తుంటారు. ఇప్పుడు అలానే 'మన్మథుడు' హీరోయిన్ కూడా బ్యాడ్ కామెంట్స్ పెట్టేవాళ్లకు అదిరిపోయే రిప్లై ఇచ్చింది. 'ఇద్దరు పిల్లల తల్లివి, కాస్త పద్ధతిగా ప్రవర్తించు.. 20 ఏళ్ల పిల్లవేం కాదు నువ్వు.. సర్జరీ చేసుకోకముందే బాగుండేదానివి, ఇప్పుడు బక్కపలుచగా ఉన్నావ్. ఇలాంటి కామెంట్స్ పెట్టే బదులు వేరే ఏదైనా పని చూసుకోండి. ఎందుకంటే వీటి వల్ల మీరు ఎలాంటి వాళ్లో అర్థమవుతోంది. అవును నాకు ముడతలు ఉన్నాయి. ఇప్పటివరకు సర్జరీలు చేసుకోలేదు. ఫిల్లర్స్ కూడా పెట్టించుకోలేదు. బొద్దుగా ఉన్నప్పుడు నాకే ఇబ్బందిగా అనిపించేది. ఇప్పుడు ఓకే కదా? జీవితంలో ఏం చేయడానికైనా టైమ్ అంటూ లేదు. కలలు కనండి. మీకు సంతోషాన్ని కలిగించే పని మాత్రమే చేయండి' అని అన్షు తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. యూకేలో పుట్టి పెరిగిన అన్షు.. 15 ఏళ్లకే ఇండస్ట్రీకి వచ్చింది. నాగార్జున 'మన్మథుడు' సినిమాతో పరిచయమైంది. తొలి మూవీతో హిట్ కొట్టింది. కానీ తర్వాత చేసిన రాఘవేంద్ర, మిస్సమ్మ చిత్రాలు ఫెయిలవడంతో తిరిగి యూకే వెళ్లిపోయింది. సైకాలజీలో మాస్టర్స్ చేసి సొంతంగా క్లినిక్ పెట్టుకుంది. 2011లో 24 ఏళ్ల వయసులోనే సచిన్ సాగర్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. వీళ్లకు ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు. అయితే చాన్నాళ్ల తర్వాత తెలుగులో 'మజాకా' మూవీతో అన్షు రీఎంట్రీ ఇచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అన్షు రీఎంట్రీ సినిమా రిలీజ్ కాగా హిట్ కాలేదు. దీంతో ఈమె తిరిగి యూకే వెళ్లిపోయింది. అయితే గత కొన్నిరోజులుగా తన ఇన్ స్టా పోస్టుల్లో వస్తున్న నెగిటివ్ కామెంట్స్‌పై ఇప్పుడు సెటైరికల్‌గా స్పందిస్తూ పోస్ట్ పెట్టింది.



గ్లామరస్ లుక్‌లో అదరగొడుతున్న శ్రేయా చౌదరి



# థియేటర్స్‌లో ఉండగానే ఓటీటీలోకి..!

సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన లేటెస్ట్ మూవీ కూలీ. ఈ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా అభిమానుల అంచనాలను అందుకోలేకపోయింది. కూలీ సినిమాలో సూపర్ స్టార్ తో పాటు అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, సత్య రాజ్, అమీర్ ఖాన్, సౌబిన్ ఇలా చాలా మంది నటించారు. ఆగస్టు 14న కూలీ సినిమా విడుదలైంది. విడుదలకు ముందు ఈ సినిమా భారీ అంచనాలను క్రియేట్ చేసింది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ దగ్గర నుంచి టీజర్, ట్రైలర్ సినిమా పై అంచనాలు భారీగా పెంచేసింది. కానీ సినిమా విడుదలైన తర్వాత మాత్రం కూలీ సినిమాకు మిక్స్ టాక్ వచ్చింది. సినిమాలో సూపర్ స్టార్ అదరగొట్టినా కూడా కూలీ సినిమా ప్రేక్షకులను అంతగా మెప్పించలేకపోయింది. ఇక కూలీ సినిమా ఇప్పటికే భారీగా వసూళ్లు రాబట్టింది. ఇప్పటికే ఈ సినిమా రూ. 200కోట్లవరకు వసూళ్లు రాబట్టింది. ఇక కూలీ సినిమా రిలీజ్ రోజే ఎన్టీఆర్, హృతిక్ రోషన్ నటించిన వార్ 2 సినిమా విడుదలైంది. దాంతో రెండు సినిమాల మధ్య క్లాష్ వచ్చింది కానీ ఆ సినిమా కూడా మిక్స్ టాక్ సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే కూలీ సినిమా ఓటీటీ డీల్ ఫిక్స్ అయ్యిందని తెలుస్తుంది. త్వరలోనే కూలీ సినిమాను ఓటీటీలో రిలీజ్ చేయనున్నారని తెలుస్తుంది. ఇక కూలీ సినిమా ఓటీటీ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుందని తెలుస్తుంది. అలాగే కూలీ సినిమాను సెప్టెంబర్ 27న నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ చేయనున్నారని అంటున్నారు. అయితే హిందీ వర్షన్ మాత్రం రిలీజ్ కు లేట్ అవుతుందని తెలుస్తుంది.సినిమా ఓటీటీలో విడుదలైన వారం రోజుల తర్వాత కూలీ హిందీ వర్షన్ ను విడుదల చేయనున్నారట. త్వరలోనే దీని పై క్లారిటీ రానుందని తెలుస్తుంది. ఓటీటీ రిలీజ్ కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఇక కూలీ సినిమా కలెక్షన్స్ పరంగా కుమ్మేస్తుంది. తొలి రోజే దాదాపు రూ. 151 కోట్ల గ్రాస్ రాబట్టి కోలీవుడ్ ఇండస్ట్రీ రికార్డుగా నిలిచింది.



# థియేటర్స్ షేక్ అవ్వాల్సిందే..!

## అల్లు అర్జున్ సినిమాలో స్టార్ హీరోయిన్ పవర్ ఫుల్ పాత్ర

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలతో దూసుకుపోతూన్నాడు. మొన్నటివరకు టాలీవుడ్ టాప్ హీరోల్లో ఒకడైన అల్లు అర్జున్ పుష్ప సినిమాతో ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. సుకుమార్ డైరెక్షన్ లో అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా అంచనాలను మించి సంచలన విజయం సాధించింది. పాన్ ఇండియా రేంజ్ లో విడుదలైన అన్ని భాషల్లో మంచి విజయాన్ని అందుకుంది. బన్నీ ఊర మాస్ అవతార్ లో అదరగొట్టారు. అల్లు అర్జున్ నటనకు ఏకంగా నేషనల్ అవార్డు కూడా వచ్చింది. ఇక ఆతర్వాత విడుదలైన పుష్ప 2 సినిమా కూడా భారీ విజయాన్ని అందుకుంది. పుష్ప 2 సినిమా ఏకంగా రూ. 1000కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియాట్ చేసింది. ఇక ఇప్పుడు అట్లీ డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. మొన్నామధ్య అట్లీ సినిమా కు సంబందించిన ఓ వీడియో వదిలారు. ఆ వీడియోలో అల్లు అర్జున్ అట్లీ కలిసి హాలీవుడ్ మేకర్స్ ను కలవడం.. వీఎఫ్ఎక్స్ టీమ్ తో మాట్లాడటం చూపించారు. సినిమా హాలీవుడ్ రేంజ్ లో ఉంటుందని ముఖ్యంగా సూపర్ హీరోల కాన్సెప్ట్ తో మూవీ ఉంటుందని ఓ వీడియో ద్వారా చెప్పకనే చెప్పారు మేకర్స్. దాంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే ఈ సినిమా పై ఇప్పటికే చాలా రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్ లో కనిపించనున్నారని అంటున్నారు. అంతే కాదు అల్లు అర్జున్ కు జోడిగా దీపికా పదుకొనె హీరోయిన్ గా నటిస్తుంది.ఈ అమ్మడితో పాటు మరో ముగ్గురు హీరోయిన్స్ కూడా ఉంటారని టాక్ వినిపిస్తుంది. ఇదిలా ఉంటే అల్లు అర్జున్ సినిమాలో రమ్యకృష్ణ కూడా నటిస్తున్నారని ఇప్పుడు ఫిలిమ్ సర్కిల్స్ లో వార్త చక్కర్లు కొడుతుంది. ఇప్పటికే రమ్యకృష్ణ చాలా మంది హీరోల సినిమాల్లో సహాయక పాత్రల్లో నటించి మెప్పించారు. అలాగే బాహుబలి సినిమాతో పాన్ ఇండియా క్రేజ్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు అట్లీ, అల్లు అర్జున్ సినిమాలో ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తారని ఇన్ సైడ్ టాక్. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332